ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక


APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 220 | ఆదివారం 29-03-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



# జర్నలిస్టులే సమాజానికి కళ్ళు చెవులు

## ఉగాది పురస్కారాలు సభలో పొదిల వెంకట్ ఉద్ఘాటన





**బషీర్బాగ్ /హైదరాబాద్/**
**సామాజిక తెలంగాణ న్యూస్/ మార్చ్ 28**

సమాజంలో ఏమి జరుగుతున్నా ప్రజలకు కళ్ళకు కనిపించినట్టు వినిపించినట్టు చూపించే నిజమైన వారదులే జర్నలిస్టులని పొదిల ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పొదిల వెంకట్ అన్నారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఉగాది పురస్కారాలు 2026 అవార్డుల ప్రధానోత్సవం లో ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలను క్షణాలలో ప్రజలకు చేరవేసే జర్నలిస్టులు సమాజానికి కళ్ళు చెవులు లాంటివారని ఆయన కొనియాడారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై కొన్ని దుష్టశక్తులు కావాలనుకునే బదనాం చేస్తుండడం కడుసోచినీయమని ఆయన పేర్కొన్నారు.జర్నలిస్టులు నీతి నియమాలకు కట్టుబడి నిజమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేసినప్పుడే ఆ సమాచారానికి ఒక విలువ ఉంటుందని ఆయన అన్నారు. అద్భుత కల్పనలు ఊహాజనితమైన వార్తలు ప్రచురించటం నిజమైన జర్నలిస్టులకు మంచిది కాదని ఆయన ఉద్భోదించారు. జర్నలిస్టుల సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తీర్చాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న ప్రభుత్వ పెద్దలపై ఉన్నదని ఆయన పునరుద్ఘాటించారు.పొదిల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల నుండి వచ్చిన సెలెక్ట్ అయిన జర్నలిస్టులకు ఈ సందర్భంగా ఉత్తమ జర్నలిస్టు అవార్డులను అయన ప్రధానశీ చేశారు.అదేవిధంగా డాక్టర్లకు పోలీస్ సిబ్బందికి కూడా ఈ సందర్భంగా అవార్డులను ప్రధానశీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలికలు నృత్య ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ గడుసు నరసింహ జనరల్ మేనేజర్ రవితేజ ధీరావత్ అనిత ఆర్కే నాయక్ కంభం రాములు ఉపేంద్ర యాదవ్ సురేష్ తిరుపతి సేవకుల రవి కే వెంకటేశ్వర్లు వినోద్ శేఖర్ నాయక్ సంకు శ్రీను సినిమా హీరో మహేష్ డైరెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.














ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ



జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 220 | ఆదివారం 29-03-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## మూసీని అడ్డుకుంటే శివతాండవమే

### ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ది చెబుతారు

- మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం
- మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం.
- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం
- ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష
- హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక.
- మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సీఎం రేవంత్

రంగారెడ్డి /సామాజిక తెలంగాణ

రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

-మిగతా 2 లో





## ఐపీఎల్ 2026లో ఆర్సీబీ బోణీ

- సన్‌రైజర్స్‌పై 6 వికెట్ల తేడాతో విక్టరీ
- తేలిపోయిన సన్ రైజర్స్ బౌలర్లు

న్యూఢిల్లీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయంతో ఆరంభించింది. శనివారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచులో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సన్ రైజర్స్ నిర్దేశించిన 202 పరుగుల లక్ష్యాన్ని 15.4 ఓవర్లలోనే ఛేదించింది. ఛాంపియన్ ఆటకు అర్థం చెబుతూ అదరగొట్టింది. 202 పరుగుల

-మిగతా 2 లో



## బెట్టింగ్ ఊబిలో పడొద్దు..

- బతుకును ఛిద్రం చేసుకోవద్దు
- ఐపిఎల్ ప్రారంభంతో యువతకు సిపి సజ్జన్నార్ హెచ్చరిక

హైదరాబాద్ /సామాజిక తెలంగాణ

బెట్టింగ్ ఊబిలో పడొద్దు.. బతుకును ఛిద్రం చేసుకోవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ట్విట్టర్ వేదికగా యువతను హెచ్చరించరు. ఐపీఎల్ సీజన్ మొదలవుతున్న తరుణంలో క్రికెట్‌ను కేవలం క్రీడగా ఆస్వాదించాలని, బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. వందలాది యాప్‌లను ప్రభుత్వం నిషేధించినప్పటికీ, ఇప్పుడు టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికగా ఈ దందా కొత్త రూపం దాల్చింది. కేవలం డబ్బు కోసం ఇటువంటి ప్రమాదకరమైన యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఆన్‌లైన్ మాత్రమే కాకుండా ఫామ్ హౌస్‌లు, రహస్య ప్రాంతాల్లో సాగే ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లపై మా ప్రత్యేక నిఘా

-మిగతా 2 లో





## గల్ఫ్ దేశాలకు ఇరాన్ వార్నింగ్

- శతృదేశాలకు మీ భూమిని ఇవ్వొద్దు..
- అలా చేస్తే శతృస్థావరాలు భూస్థాపితం అయ్యేవరకు మేం దాడులు చేస్తూనే ఉంటాం.
- 'మేం ముందుగా ఏ దేశంపైనా దాడి చేయబోమని ఎన్నోసార్లు చెప్పాం
- మా ఆర్థిక మూలాలు, నిర్మాణాలపై దాడి జరిగినప్పుడు మాత్రమే మేం ఎదురుదాడి చేస్తాం

న్యూఢిల్లీ /సామాజిక తెలంగాణ

అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం కొనసాగుతున్న వేళ పొరుగునే ఉన్న గల్ఫ్ దేశాలకు ఇరాన్ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్ శతృదేశాలైన అమెరికా, ఇజ్రాయెల్‌లకు తమ దేశాల్లో చోటు ఇవ్వొద్దని సూచించింది. గల్ఫ్ దేశాల్లో అమెరికా మిలిటరీ స్థావరాలు ఏర్పాటు చేసుకుని, అక్కడ్నుంచి ఇరాన్‌పై దాడిచేస్తోంది. అందువల్ల తమ దేశంపై దాడి చేసేందుకు అనువుగా అమెరికా సహా ఏ దేశానికి స్థలం ఇవ్వొద్దని ఇరాన్ కోరింది. ఈ మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ శనివారం ఒక ప్రకటన చేశారు. సౌదీ అరేబియా, యూఏఈ, ఒమన్, కువైట్, ఖతార్ దేశాలు ఈ ప్రాంతంలో అభివృద్ధి, రక్షణ కోరుకుంటే తమ శతృదేశాల సైన్యాన్ని వారి భూభాగంలోకి అనుమతించకూడదని సూచించారు.

-మిగతా 2 లో



## యుద్ధం సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటున్నాం

అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడింది

2 లో

## భార్యతో అసహజ శృంగారం నేరం కాదు..

మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు



2 లో

## కాళేశ్వరం అవినీతికి కేసీఆర్ బాధ్యుడు


### అవినీతిని పట్టుకోవడంలో సీఎం రేవంత్ విఫలం

- ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం
- సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది.
- రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు.
- కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్ /సామాజిక తెలంగాణ

కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా

-మిగతా 2 లో



## బెంగాల్‌ను టార్గెట్ చేస్తే.. కేంద్రంలో బీజేపీని గద్దె దించుతా

- రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇళ్ల పైకి బుల్డోజర్లను ప్రయోగిస్తుంది
- బీజేపీ పార్టీ ఆదేశాల మేరకే ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎలక్షన్స్‌కు ముందు హడావిడిగా 'సర్' ప్రక్రియ చేపట్టింది
- రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేకుండా చేయడం, ఆ పార్టీ నుంచి దేశాన్ని రక్షించడమే తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం

న్యూఢిల్లీ

పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పై తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్ లో శుక్రవారం రామనవమి శోభాయాత్ర జరుగుతున్న సమయంలో ఘర్షణలు చోటుచేసుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. పశ్చిమబెంగాల్‌ను ధ్వంసం చేయాలని చూస్తే బీజేపీ దేశంలో అధికారం కోల్పోవడం ఖాయమని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఢిల్లీని స్వాధీనం చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలతో కలిసి

-మిగతా 2 లో



## ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

- అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం
- మెట్రో విస్తరణకు మార్గం సుగమం
- తీర్మానం ప్రవేశ పెట్టిన సీఎం రేవంత్



హైదరాబాద్, /సామాజిక తెలంగాణ

హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారిపోనుంది.

-మిగతా 2 లో



## యుద్ధం ఎఫెక్ట్..

- తీవ్ర ఇంధన సంక్షోభంలో పాకిస్థాన్..
- గ్యాస్ సిలిండర్ ధర ఎంతో తెలుసా..?

న్యూఢిల్లీ /సామాజిక తెలంగాణ

యుద్ధం కారణంగా దాయాది దేశం పాకిస్థాన్ తీవ్ర ఇంధన సంక్షోభంలో చిక్కుకున్నది. పశ్చిమాసియా లో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావంతో అక్కడ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయి. దేశవ్యాప్తంగా 11.67 కిలోల గ్యాస్ సిలిండర్ ధర.. పాకిస్థాన్ రూపాయల్లో ఏకంగా రూ.5,135 స్థాయికి పెరిగింది. పంజాబ్ ప్రావిన్స్ లో

-మిగతా 2 లో

# మూసీని అడ్డుకుంటే శివతాండవమే

మొదటి తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు,డిజిపి శివధర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# యుద్ధం సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటున్నాం

**అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడింది**

**న్యూఢిల్లీ**



పశ్చిమాసియా లో ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు చేస్తున్న యుద్ధంతో ప్రపంచ దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. పలు దేశాలను ఇంధన కొరత ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఈ క్రమంలో యుద్ధం విసురుతున్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో సమర్థంగా ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం నొయిడా లో అంతర్జాతీయ విమానాశ్రయం తొలి దశను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని ప్రధాని అన్నారు. అక్కడ నెల రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోందని చెప్పారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందని తెలిపారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ సంక్షోభం నుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు. ఇలాంటి సమయాల్లో ప్రజలు ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఇంధన సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ.. ఈ విషయంలో ప్రజలను భయాందోళనకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయవద్దని ప్రత్యర్థి రాజకీయ పార్టీలను కోరారు. తమ ప్రభుత్వ విధానాలు దేశ ప్రయోజనాలకు, దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయని ప్రధాని చెప్పారు. కాగా నోయిడాలోని జేవర్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో రూ.11,200 కోట్లతో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. అధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సాయంతో, 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయ రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంటుంది. సరకు రవాణా కోసం కార్గో–లాజిస్టిక్ జోన్‌లను అనుసంధానిస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌ను కూడా నిర్మించారు.

# భార్యతో అసహజ శృంగారం నేరం కాదు..

**మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు**

**న్యూఢిల్లీ**



ఓ కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. భార్య తో 'అసహజ శృంగారం' జరిపారన్న ఆరోపణలపై భర్త మీద ఐపీసీ సెక్షన్ 377 కింద కేసు నమోదు చేయడం చెల్లదని స్పష్టం చేసింది. ఈ మేరకు గ్వాలియర్ ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళ్తే.. మధ్యప్రదేశ్‌లోని భిండ్ జిల్లాకు చెందిన ఓ మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది.తన భర్త తనపై అసహజ శృంగారానికి పాల్పడ్డాడని, వరకట్నం కోసం వేధించాడని, దాడిచేసి బెదిరించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు ఆమె భర్తపై సెక్షన్ 377 (అసహజ నేరాలు), 498ఏ (వరకట్న వేధింపులు), 323 (దాడి), 506 (బెదిరింపులు) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని కోరుతూ భర్త హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మిలింద్ రమేష్ ఫడ్కే, సెక్షన్ 377 కింద నమోదైన కేసును కొట్టివేశారు.వివాహిత దంపతుల మధ్య జరిగే లైంగిక చర్యలను ఈ సెక్షన్ కింద నేరంగా పరిగణించలేమని ధర్మాసనం అభిప్రాయపడింది. వైవాహిక బంధంలో భర్త తన భార్యతో చేసే లైంగిక చర్య అత్యాచారం కాదని సెక్షన్ 375 లో ఉన్న మినహాయింపును కోర్టు ప్రస్తావించింది. అందువల్ల భార్యాభర్తల మధ్య జరిగే అసహజ సంభోగాన్ని కూడా సెక్షన్ 377 కింద నేరంగా చూడలేమని స్పష్టంచేసింది. అయితే వరకట్న వేధింపులు, దాడి, బెదిరింపులకు సంబంధించిన ఇతర సెక్షన్ల కింద కేసులను కొట్టివేయడానికి కోర్టు నిరాకరించింది.అసహజ శృంగార ఆరోపణ మినహా ఇతర ఆరోపణలపై విచారణ కొనసాగించాలని ఆదేశించింది. ఇటీవల గ్వాలియర్–చంబల్ ప్రాంతంలో వైవాహిక వివాదాల్లో సెక్షన్ 377ను ఆయుధంగా వాడుతున్నారని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.

# కాళేశ్వరం అవినీతికి కెసిఆర్ బాధ్యుడు

మొదటి తరువాయి

మారాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న బీఆర్ఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీరు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి. కేంద్రం ఏమిస్తున్నదో తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఖజానా పరిస్థితి బాగాలేదు.' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యయుతంగా ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు.. ప్రజలకు ఉపయోగ పడితే ఆ ఆ పార్టీలను వారు స్వాగతిస్తారన్నారు.

# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

మొదటి తరువాయి

నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని పక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో మెట్రో నెట్వర్క్‌ను భారీగా విస్తరించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే ప్రస్తుతం ఫేజ్–1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల, కొత్తగా చేపట్టబోయే ఫేజ్–2 పనులకు అనేక సాంకేతిక , చట్టపరమైన అడ్డంకులు ఎదురవు తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన కొన్ని నిబంధనలను పరిష్కరించాలన్నా, మెట్రో విస్తరణ వేగంగా జరగాలన్నా మొత్తం నెట్వర్క్ ప్రభుత్వ ఆధీనంలో ఉండటం అత్యవసరమని ముఖ్యమంత్రి సభలో వివరించారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థ నుండి మెట్రో ఫేజ్–1ను 'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ్' ద్వారా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుందని వివరించారు. ఈ స్వాధీన పక్రియతో పాటు మెట్రోను నగరం నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను ఆవిష్కరించింది. ఫేజ్–2ఏ కింద సుమారు 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గాల నిర్మాణం చేపట్టబోతుండగా, ఫేజ్–2బి కింద మరో 86.1 కిలోమీటర్ల విస్తరణ కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విస్తరణ పూర్తయితే హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. నగరంలో వేగంగా పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మెట్రో సేవలను మెరుగుపరచడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం నేరుగా నిర్వహణ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో టిక్కెట్ ధరల నియంత్రణ, మెరుగైన సౌకర్యాలు , కొత్త మార్గాల అనుసంధానం మరింత సులభతరం కానుంది.

# ఐపీఎల్ 2026లో ఆర్సీబీ బోణీ

మొదటి తరువాయి

లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీ ఆదిలోనే షాక్ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ 7 బంతుల్లో 8 రన్స్ చేసిన తర్వాత ఔట్ అయ్యాడు. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్‌తో విరాట్ కోహ్లీ .. మెరుపు భాగస్వామ్యం నమోదు చేశాడు. తొలుత పడిక్కల్ ఎదురుదాడికి దిగగా.. ఆపై కోహ్లీ కూడా జాయిన్ అయ్యాడు. దీంతో ఆర్సీబీ స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఎప్పుడెప్పుడు మ్యాచ్ ముగిద్దామా అన్నట్లు ఆర్సీబీ ప్లేయర్లు బ్యాటింగ్ చేశారు.కోహ్లీ, పడిక్కల్ కలిసి మూడో వికెట్‌కు 45 బంతుల్లో 101 రన్స్ చేసి.. జట్టు విజయాన్ని ఖరారు చేశారు. 26 బంతుల్లో 61 రన్స్ చేశాక పడిక్కల్ ఔట్ అయినా.. కోహ్లీ మాత్రం తగ్గలేదు. చివరి వరకు క్రీజులో ఉండి జట్టును గెలిపించాడు. కోహ్లీ ఈ మ్యాచులో 38 బంతుల్లో 69 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. కెప్టెన్ రజత్ పాటీదార్ 12 బంతుల్లో 31 రన్స్ చేసి విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. దీంతో ఆర్సీబీ 15.4 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఐపీఎల్ 2026ను విజయంతో ఆరంభించింది.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్ రైజర్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ 38 బంతుల్లో 80 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆర్సీబీ బౌలర్లలో జాకబ్ డఫీ.. 4 ఓవర్లలో 22 రన్స్ ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ 2026లో భాగంగా ఆదివారం ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్ జరగనుంది.

# బెట్టింగ్ ఊబిలో పడొద్దు..

మొదటి తరువాయి

ఉంటుందని సజ్జన్నార్ హెచ్చరించారు. బెట్టింగ్ వల్ల అప్పులపాలై కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి తెచ్చుకోవద్దు. మీ పరిసరాల్లో ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా మా వాట్సాప్ నంబర్ 94906 16555 కు సమాచారం ఇవ్వండని శనివారం వీడియో షేర్ చేశారు. క్రికెట్ అభిమానులకు ఐపీఎస్–2026 పండుగ మొదలైంది. శనివారం రాత్రి 07:30 గంటలకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. ఐపీఎల్ 19వ సీజన్ మే 31 వరకు నిర్వహించనున్నారు. ఈ లీగ్‌లో మొత్తంగా 10 జట్లు తలపడనుండగా.. 74 మ్యాచ్‌లు జరుగనున్నాయి. అయితే, ఐపీఎల్ అంటే గుర్తొచ్చే మరో విషయం బెట్టింగ్. ఈ సమయంలో బెట్టింగ్ రాయుళ్లు రెచ్చిపోతుంటారు. అమయాక యువతను లక్ష్యంగా చేసుకుని కోట్లు దండుకుంటుంటారు. ఐపీఎల్ వేళ వందల కోట్ల రూపాయలు చేతులు మారుతుంటాయి. ఈ సందర్భంగా యువతకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. బెట్టింగ్ వల్ల అప్పులు పెరిగి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దాని జోలికి వెళ్లకుండా క్రికెట్‌ను కేవలం క్రీడగా మాత్రమే ఆస్వాదించాలని యువతకు పిలుపునిచ్చారు.

# గల్ఫ్ దేశాలకు ఇరాన్ వార్నింగ్

మొదటి తరువాయి

ఈ సందర్భంగా పెజెష్కియాన్ ఎక్స్ వేదికగా స్పందించారు. "మేం ముందుగా ఏ దేశంపైనా దాడి చేయబోమని ఎన్నోసార్లు చెప్పాం. మా ఆర్థిక మూలాలు, నిర్మాణాలపై దాడి జరిగినప్పుడు మాత్రమే మేం ఎదురుదాడి చేస్తాం. ఈ ప్రాంతంలోని పొరుగు దేశాలకు చెప్పేదేంటంటే.. శతృవులు మాపై యుద్ధానికి మీ నేలను వాడుకోనివ్వకండి. అలా చేస్తే శతృస్థావరాలు భూస్థాపితం అయ్యేవరకు మేం దాడులు చేస్తూనే ఉంటాం. వారికి సహకరించిన వారిని కూడా వదలబోం" అని ఆయన పేర్కొన్నారు.గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గల్ఫ్ దేశాల్లోని చమురు క్షేత్రాలపై కూడా దాడులు జరిగాయి. దీంతో ఆయా దేశాలకు తీవ్ర నష్టం జరిగింది. దీని ఫలితంగా చమురు ఉత్పత్తి భారీగా తగ్గిపోయే అవకాశం ఉంది. మరోవైపు అమెరికా, ఇరాన్ మధ్య చర్చల ప్రతిపాదన వచ్చింది. కానీ, ఈ విషయం ఒక కొలిక్కి రావడం లేదు. చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి.

## బెంగాల్‌ను టార్గెట్ చేస్తే..

# కేంద్రంలో బీజేపీని గద్దె దించుతా

మొదటి తరువాయి

ముందుకు వెళ్తానని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడారు.రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇళ్ల పైకి బుల్డోజర్లను ప్రయోగించి ప్రజలందరినీ బయటకు గెంటేస్తారని మమత ఓటర్లను హెచ్చరించారు. తమ గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటూ బీజేపీ నేతలు అన్ని హద్దులను దాటుతున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ ఆదేశాల మేరకే ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎలక్షన్స్‌కు ముందు హడావిడిగా 'సర్' ప్రక్రియ చేపట్టిందని ఆరోపించారు. ఓటరు జాబితా నుంచి బెంగాలీ ఓటర్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్‌ను బీజేపీ పావులా వాడుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేకుండా చేయడం, ఆ పార్టీ నుంచి దేశాన్ని రక్షించడమే తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో తరచూ కొండచరియలు విరిగిపడుతుండడం వల్ల అక్కడి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని మమత ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టి.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లే వారికి తమ ప్రభుత్వం గృహవసతితోపాటు రూ.10 లక్షల ఆర్థికసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో గెలువగానే దేశంలోని ఇతర రాజకీయ పార్టీలతో కలిసి కేంద్రంలో బీజేపీని గద్దె దించుతానని హెచ్చరిక చేశారు.


# యుద్ధం ఎఫెక్ట్..

మొదటి తరువాయి

ఈ ధరల పెరుగుదల మరీ ఎక్కువగా ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు తెలుపుతున్నాయి.గ్యాస్ ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఎల్పీజీతో నడిచే ఆటోలు, బస్సులు, మినీ బస్సుల రవాణా చార్జీలు పెరగడంతో తక్కువ, మధ్యతరగతి ఆదాయ వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. మరోవైపు ఈద్, నౌరోజ్ సెలవుల కారణంగా ఇరాన్ నుంచి గ్యాస్ సరఫరా గణనీయంగా తగ్గింది. దాంతో సంక్షోభం మరింత తీవ్రమైంది. పాకిస్థాన్‌లో ఇంధన నిల్వలు కూడా ప్రమాదకర స్థాయిలో అడుగంటిపోయాయి. దేశంలో కేవలం 11 రోజులకు సరిపోయేంత మాత్రమే ముడి చమురు ఉంది.అదేవిధంగా 27 రోజులకు సరిపోయే పెట్రోల్, 21 రోజులకు సరిపోయే డీజిల్, 9 రోజులకు సరిపోయే ఎల్పీజీ నిల్వలు ఉన్నాయి. ఈ విషయాన్ని పాకిస్థాన్ పెట్రోలియం శాఖ కార్యదర్శి సెనేట్ కమిటీకి తెలిపారు. పాకిస్థాన్ తన పెట్రోలియం అవసరాల్లో దాదాపు 70 శాతం మధ్యప్రాచ్యం నుంచే దిగుమతి చేసుకుంటున్నది. ప్రస్తుత సంక్షోభంవల్ల సరఫరా మార్గాలు దెబ్బతిన్నాయి. సరఫరాలో అంతరాయాల కారణంగా ఏప్రిల్ 14 తర్వాత దేశంలో తీవ్రమైన గ్యాస్ కొరత ఏర్పడవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు పిట్ల మనోహర్

**మార్చి 28 మూసాపేట్ (సామాజిక తెలంగాణ)**
శ్రీరామ నవమి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం మోతీ నగర్ బబ్బుగూడలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణం రంగా రంగా వైభవంగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ మూసాపేట్/ మోతీ నగర్ డివిజన్ పూర్వ అధ్యక్షులు పిట్ల మనోహర్ మరియు రహమత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు కేతావత్ రమేష్ హాజరయ్యారు, మరియు బిజెపి నాయకులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామి వారి ఆశీర్వాదములు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మూసాపేట్ డివిజన్ పూర్వ ప్రధాన కార్యదర్శి



భాస్కర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు కె. రాజేష్ బొబ్బుగూడ అధ్యక్షులు, బి.శివ ఆలయ కమిటీ చైర్మన్, కే. ప్రవీణ్ కుమార్, కె. ఉదయ్ కుమార్, బి. శ్రీను, వెంకటేష్, భాస్కర్ అంజి మరియు బబ్బు కూడా బస్తి పెద్దలు, మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రహదారుల పై పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**రోడ్డు ప్రమాదాలను నివారించాలి**
**మత్తు పదార్థాలపై నిఘా పెంచాలి**
**రోడ్డు భద్రత సమీక్షలో జిల్లా కలెక్టర్**

**పాపన్నపేట,(మెదక్) సామాజిక తెలంగాణ, మార్చి: 28**
రహదారుల పై పెండింగ్ పనులు పూర్తి చేసి వాహనా దారులు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యాన్ని చేరేలా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ, మత్తు పదార్థాల నిర్మూలనపై సమావేశ నిర్వహించారు .

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..**
ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు సకాలంలో క్షేమంగా ఇంటికి చేరాలన్నారు.
రోడ్ల పై పెండింగ్ లో ఉన్న సి సి కెమెరాలు సిగ్నల్స్ విద్యుత్ దీపాలు సైన్ బోర్డులు, గుంతలు పూడ్చి పెండింగ్ పనులు లేకుండా చూడాలన్నారు.
విద్యాసంస్థల్లో, కళాశాలలో రోడ్డు భద్రత నియమాల గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు



ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నందున వాహన దారులు నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, రోడ్ల పై ఉన్న వివిధ సిగ్నల్, మార్కింగ్ గురించి తెలుసుకొని జాగ్రత్తగా ప్రయాణం చేయాలని సూచించారు. మత్తు పదార్థాలపై నిఘా పెంచాలన్నారు. మత్తుకు అలవాటు పడి యువకులు భవిష్యత్తు కోల్పోకుండా చూడాలన్నారు.

**జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..**
ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు నివారించవచ్చని, విద్యాలయాల్లో,మెడికల్ షాపుల్లో, పరిశ్రమలలో నిరతరం మత్తు పదార్థాలపై నిఘా పెట్టామన్నారు. మత్తు తో జీవితాలు చిత్తు అయిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, డి ఎస్పీ లు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావాన్ని పెంపొందించేందుకే సాంస్కృతిక ప్రదర్శనలు

**సాంస్కృతిక యువజన శాఖ సలహా**
**మండలి సభ్యులు అంతడుపుల నాగరాజు**
**అలరించిన శ్రీ సీతారాముల కళోత్సవాలు**

**మందమర్రి మార్చి 28' (సామాజిక తెలంగాణ):**
భక్తి భావాన్ని ప్రజల్లో పెంపొందించిందికి సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ సాంస్కృతిక శాఖ మండలి సలహాదారులు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మందమర్రి పట్టణంలోని యాపల్ శ్రీ కోదండ రామాలయం వద్ద నిర్వహించిన శ్రీ సీతారాముల కలోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ సంగార్తి సంతోష్ నటరాజ విగ్రహానికి పూలమాల వేశారు. మంచిర్యాల జిల్లా నృత్య కళా సమస్య సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ సారథ్యం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ బెల్టులో కళలకు కొదవలేదని ఈ ప్రాంత ప్రజలు కళలను ఎప్పుడు ఆదరిస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ గాయకుడు జంగిలి బాలకృష్ణ వినాయక శ్లోకంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమీక్ష ఆర్ట్స్ అకాడమీ పాలస బృందం ప్రదర్శించిన సీతా రామ కళ్యాణం,హారిక బృందం ప్రదర్శించిన రామ మీరా నృత్య రూపకం అభిజ్ఞ బృందం ప్రదర్శించిన భావములు భాసముల నృత్య రూపకం






అలరించాయి. యూట్యూబ్ నృత్య కళాకారిణి అంజలి జానపద నృత్యం, ఆకట్టుకున్నాయి. జానీ బాయ్ ఆర్కెస్ట్రా బృందం కళాకారులు జంగిలి బాలకృష్ణ,ప్రసన్న, సాధనవేణి ప్రభాకర్, కవిత, సింగర్ పోలు సంపత్ లు పాడిన పాటలు ప్రేక్షకులను కట్టి పడేశాయి. అధ్యశ్రీ,సుదీక్ష,ఎస్.కె తాన్య,శ్రీ చరిత,హాసిని చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో యూట్యూబ్ స్టార్ ఉప్పులేటి రాజమౌళి, కాంగ్రెస్ యువ నాయకుడు రాయబారపు కిరణ్, ప్రముఖ రచయిత (పాత్రికేయులు) విత్తనాల శ్రీనివాస్,బైరం రాము,శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు బొద్దిరెడ్డి రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి బొద్దున ఓం ప్రకాష్, కోశాధికారి అద్దూరి సాంబమూర్తి,వర్ష సంపత్, రాసపాక అశోక్,కొమ్ముశెట్టి తిరుపతి,పైడిపల్లి కుమార్, ఓదెలు,నూనె రవి,డాక్టర్ రవి,తదితరులు,పాల్గొన్నారు.

# 24 ఏరియా సీత రామాలయంలో అన్నదానం



**సామాజిక తెలంగాణ మార్చి 28 ఇల్లందు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా సీత రామాలయం లో శనివారం మహా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ హాజరై మహా అన్నదాన ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాముని ఆశీస్సులతో ప్రతి ఇంట ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో, పాడి పంటలతో, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. సారయ్య, 22వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, మాదాసు సుమన్, లలిత్ కుమార్ పాసి , సతీష్ పాషి, ఉరుసు రామకృష్ణ, శరత్, కుమార్, నవీన్, శివ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో పార్టీ విస్తరణకు శ్రీకారం మూడు మండలాల్లో నియామకాల



**సామాజిక తెలంగాణ మార్చి 28 సరోజినాపురం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజినాపురం ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ ఒ ఒడిశా రాష్ట్రాల ఇన్చార్జ్ అయిన శ్రీ మద్దిశెట్టి సామేలు ఆధ్వర్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్సీపీ అధ్యక్షులు ఊకె వెంకన్న మరియు పినపాక నియోజకవర్గ ఇన్చార్జి కారం చంద్రయ్య సమక్షంలో చర్ల, దుమ్ముగూడెం మరియు మణుగూరు మండలాలకు సంబంధించిన నాయకులను నియమించడం జరిగింది.
నియమితుల వివరాలు:
చర్ల మండల అధ్యక్షులు -- గొంది సుందర్ రావు
చర్ల మండల కార్యదర్శి -- ఇరప బాలకృష్ణ
దుమ్ముగూడెం మండల అధ్యక్షులు -- కారం చంటి
దుమ్ముగూడెం మండల కార్యదర్శి -- కురసం చెన్నయ్య
మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు -- రాధారపు పుష్ప
ఈ నియామక పత్రాలను మద్దిశెట్టి సామేలు చేతుల మీదుగా వారి నివాసంలో అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కొ కన్వీనర్ గా ఉదయ్ స్వేరో వారియర్



**తల్లాడ మార్చి 28, సామాజిక తెలంగాణ న్యూస్ ...**
ఖమ్మం అంబేద్కర్ భవన్లో జరిగినటువంటి మహానీయుల ఉత్సవ కమిటీ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా
నిర్వహిస్తున్నటువంటి భారత రాజ్యాంగ నిర్మాత,వశ్వ జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ కో కన్వీనర్ గా భీమ్ వారియర్స్ అధ్యక్షులు మరియు మాజి బి.ఎస్.పి జిల్లా ఇన్చార్జి ఉదయ్ స్వేరో వారియర్ ని శనివారం జరిగిన సమావేశంలో నియమించడం జరిగినది. ఉదయ్ స్వేరో వారియర్ మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నెల 14వ తారీఖున తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేటు వంటి అంబేద్కర్ వేడుకల్లో ఖమ్మం జిల్లావ్యాప్తంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగినది,ఈ ఉత్సవాలకు ప్రజా ప్రతినిధులు మరియు, జిల్లా కలెక్టర్ హాజరవుతున్నారు. ఈ దేశంలో 46 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి పేదవర్గాల హక్కుల కోసం కార్మికుల హక్కుల కోసం, మహిళల హక్కుల కోసం,నిరంతరం పోరాడి,ప్రపంచం గర్వించదగ్గ దేశ రాజ్యాంగం ఈ దేశ ప్రజలకు అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహిస్తున్నటువంటి ఈ మహోత్సవంలో పాల్గొని ఆశయ సాధనలో లక్ష్యంగా జరుగుతున్న ఈ మహాసంగ్రామ రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది.

## అన్నదాతలు ముత్యాల కృష్ణ ప్రేమ్ కుమార్ ను అభినందించిన అమీర్పేట్ డివిజన్ అధ్యక్షులు ముత్యాల హనుమంతరావు



**మార్చి 28 బల్కంపేట్ (సామాజిక తెలంగాణ)**
శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం, బల్కంపేట్ అమ్మవారి ఆలయం ఎదురు ప్రాంగణంలో ముత్యాల కృష్ణ , ప్రేమ్ కుమార్,ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి శనివారం రోజు చేస్తున్నటువంటి అన్నదాన కార్యక్రమం దాత నెల్లూరు నారాయణ సహకారంతో ఈరోజు దాదాపు 350 మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో అమీర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది వారితోపాటు స్థానిక నాయకులు, వనం శ్రీనివాస్,రంగా రణధీర్ గౌడ్, పోతురాజు కుమార్, మహేష్ యాదవ్, ఎర్రోళ్ల మోహన్, కాసాని ప్రదీప్ గౌడ్, ముత్యాల నిఖిల్, నరసింహ, సునీల్, తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ బోర్డు నిర్వహించాలి

**టిబిజికేస్ నాయకులు సారంగపాణి**



**మందమర్రి మార్చి 28: (సామాజిక తెలంగాణ):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం సింగరేణి కార్మికుల అనేక హక్కులు హరించి వేస్తుందని టీబీజీకేఎస్ నాయకులు ప్రతాప్ సారంగపాణి ఆరోపించారు.సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించా లని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ ఇచ్చిన పిలుపు లో భాగంగా ఏరియాలోని కాసిపేట 2 గని పై శనివారం నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నెలకు 3 మెడికల్ బోర్డులు నిర్వహించి 100% కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. సింగరేణి సంస్థకు ప్రభుత్వం నుండి రావాల్సిన 49వేల కోట్లు బకాయిలు పేరకుపోయి కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి,మిత్ర కార్మిక సంఘాలకు బుద్ధి చెప్పే రోజు ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. సింగరేణిలో వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులకు న్యాయం చేయలని,బకాయిలు చెల్లించి సింగరేణిను కాపాడాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గని మేనేజర్ లక్ష్మి నారాయణకు అంద చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకీ, యాదగిరి,ఆయిల్ రవి, రాజయ్య, తిరుపతి, కేదారి, మీస రాజేష్,రవి, దినేష్,శ్రీకాంత్,అర్జున్, కార్మికులు, పాల్గొనారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**మందమర్రి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ**



**మందమర్రి మార్చి 28: (సామాజిక తెలంగాణ):**
సింగరేణి యాజమాన్యం నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించడంలో బాగంగా అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించు కోవాలని మందమర్రి సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెనర్షిప్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కాస్మోటాలజీ కోర్సు పూర్తి చేసిన వారికి శనివారం సర్టిఫికెట్లను అందచేసి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి సి అండ్ ఎండీ సూచనల మేరకు నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే దిశగా సింగరేణి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా సామాజిక బాధ్యతగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనీ ఆర్థికంగా ఎదగాల న్నారు.ఈ కార్యక్రమంలో సేవ అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ ,ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్,ఎంవిటిసి అడిషనల్ మేనేజర్ టి శ్రీధర్,అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్, అశోక్ కుమార్, కాస్మోటాలజీ ట్రైనర్ ప్రీతి, ఎంవిటిసి ఇన్స్ట్రక్టర్ డి శ్రీనివాస్,పాల్గొన్నారు.

# ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల.జంగయ్య.**
**మధ్యాహ్న భోజన కార్మికులతో ప్రత్యేక సమావేశం.**
**.మండల మధ్యాహ్న భోజన నూతన కమిటీ ఎన్నిక.**



**సామజిక తెలంగాణ, మార్చి 28 ,జిల్లేడు చౌదరిగూడె.**
రాష్ట ప్రభుత్వం తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్క రించాలని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, ఏఐటి యుసి మండల గౌరవ అద్యక్షుడు జిల్లెల.వెంకటేష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో మధ్యాహ్నం భోజన కార్మికులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .మధ్యాహ్నం భోజన కార్మికులకు నెలకు 3000 వేతనమిస్తూ పనిచేయించుకుంటున్నారంటే వారితో వెట్టిచాకిరి చేయించుకోవడమే అవుతుందని విమర్శించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిమిత్తం ఒక్కో విద్యార్థికి 6 రూపాయలు చొప్పున కేటాయించింది. ప్రభుత్వం అలాగే ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి 9 రూపాయలను ఇ స్తుంది. ఆరు రూపాయలకు తొమ్మిది రూపాయలకు ఏమి కొని తెచ్చి వండి పెట్టాలని ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు.నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి కొనలేని తినలేని స్థితిలో ప్రజానీకం కొట్టుమిట్టాడుతుంటే మధ్యాహ్న భోజన కార్మికులుఅప్పులు చేసి పిల్లలకు పొట్ట మార్చకుండా అన్నం పెడుతున్నారని కనీసం నెల నెలకు బిల్లులో వచ్చే పరిస్థితి కూడా లేదని వారన్నారు.గురుకుల పాఠశాలలో ఇంటి గ్రేటెడ్ స్కూల్ ను తెలంగాణ మాడల్ స్కూల్స్ అని పేర్లు పెట్టి ఏవేవో అభివృద్ధి చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రాథమిక ఉన్నత పాఠశాలలపై దృష్టి పెట్టి కనీస వసతులు కల్పించి పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలన్నిటిని కూడ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్ని రకాల నిత్యవసర వస్తువులు ప్రభుత్వమే సప్లై చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల మధ్యాహ్న బోజన నూతన కమిటీ వేయడం జరిగింది. మండల అధ్యక్షులుగా ఎండి. చోటమియా, ఉపాధ్యక్షులుగా రాధాలక్ష్మి ,ప్రధాన కార్యదర్శిగా శేఖర్ గౌడ్, సహాయ కార్యదర్శిగా మహేశ్వరి రవి, కోశాధికారిగా శివంఈశ్వరి, కమిటీ సభ్యులుగా మరో 10 మందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోబికేఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, ఎటియు సి మండల గౌరవ అద్యక్షులు జి.వెంకటేశ్,ఏఐటీయూసీ నాయకులు ఎండి.షబ్బీర్, వీరేశం,మధ్యహన బోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీరాముడి పట్టాభిషేకం

**వైభవంగా స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం**



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మార్చి (28)**
గోపాల్ పేట్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో వసంత పక్ష ప్రయుక్త శ్రీరామ నవమి తిరుకళ్యాణ శతాబ్ది బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణ మండపంలో శ్రీరామ నవమి నాడు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరగగా, అదే వేదికపై చైత్ర శుద్ధ దశమి పుష్యమి శనివారం రామయ్యకు మహా పట్టాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టాభిషేకం జరుగుతుండగా రామయ్య రాజసం చూసి భక్తులు పరవశించిపోయారు. ఈ ఉత్సవానికి గ్రామ సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రామాలయంలో ఉదయం నిత్య విధులు అనంతరం 10 గంటలకు కళ్యాణ మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తులను వేంచేపు చేసి అలంకార ఆరాధన గావించి, నిర్విఘ్నతాసిద్ధి కొరకు శ్రీవిశ్వక్సేనార్చన, ద్రవ్య శుద్ధి కొరకు పుణ్యాహవచనం నిర్వహించారు."అనంతరం పుణ్యాహ జలములతో పట్టాభిషేక ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండపారాధన గావించి, మండపంలో ముందుగా చతుస్సముద్రోదక కలశాలను, మధ్యలో 500 నదుల తీర్థ కలశాలను (శ్రీమద్రామాయణంలో పేర్కొన్న విధంగా) స్థాపించి అర్చించి, పట్టాభిషేక సర్గ పారాయణం నిర్వహించారు. తదనంతరం కలశోదకములతో పట్టాభిషేక మంత్ర పఠన పూర్వకంగా స్వామివారికి పట్టాభిషేకం నిర్వహించి, స్వర్ణ కిరీటం, పాదుకలు, హారాలు, ఛత్ర-చామరాది లాంఛనాలను సమర్పించారు. నివేదన గావించి మంగళ నీరాజనంతో పట్టాభిషేకం కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం భక్తుల పై మంత్ర జలాన్ని చిలకరించారు. ఈ రోజు రాత్రి స్వామివారి పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి పట్టాభిషేక మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

# వృద్ధ దంపతులపై దాడి చేసి బంగారు అభరణాలు ఎత్తుకెళ్లిన నిందితుడి అరెస్ట్




**సామాజిక తెలంగాణ న్యూస్ చిన్న శంకరంపేట మార్చి 28**
పట్టపగలు వృద్ధ దంపతులపై దాడి చేసి నగలు దోపిడీకి పాల్పడిన కేసును 48 గంటలలో చేదించినట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు, ఈ నెల 25 శంకరంపేట మండలం జంగార్రై గ్రామానికి చెందిన వృద్ధ దంపతులైన తుమ్మల అంజయ్య తుమ్మల సావిత్రి దంపతులపై దాడి చేసి 2 1/2 తులాల బంగారు పుస్తెలతాడు, 1 1/2 తులాల బంగారు గొలుసు, 1/2 తులం బంగారు ఉంగరం ఎత్తుకెళ్లారు, ఈ కేసును పరిశీలించిన అదనపు ఎసీమహేందర్ నిందితులను పట్టుకోనికి ప్రత్యేక బృందాల ఏర్పాటు చేశారు, ఈ క్రమంలో తేదీ 28 నాడు తూప్రాన్ బస్టాండ్ లో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని పోలీసులు పట్టుకుని విచారించగా ఆ వ్యక్తి నేరానికి పాల్పడినట్టు ఒప్పుకోవడంతో అతని వద్ద నుండి అభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు, నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్టు తెలిపారు, అప్పులు ఎక్కువగా కావడంతో నిందితుడు సులభంగా సంపాదించాలని ఆశతో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలియ చేశాడన్నారు , ఈ కేసును తొందరలోనే చేదించిన పోలీస్ బృందాలను ఎస్పీ అభినందించారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, సిఐలు ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అన్నారుగూడెం లో పారిశుధ్య లోపం నిద్రమత్తులో అధికార యంత్రాంగం

**అన్నారు గూడెంలో అనారోగ్యంతో ప్రజలు**
**ప్రజల సమస్యలను తీర్చేది ఎప్పుడు అధికారులు**
**పారిశుద్ధ్య నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు**
**సెక్రెటరీ ఎంపీ ఓ అంటున్న ప్రజలు**
**గ్రాంట్లు ఎక్కడికి పోయినవి**
**గ్రామపంచాయతీలో ఇంటి వాటర్ పన్ను పండు లేదా**





**అన్నారుగూడెం (ఖమ్మం బ్యూరో) మార్చి 29 (సామాజిక తెలంగాణ న్యూస్) :**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో పారిశుధ్య లోపంతో ప్రజలు అల్లాడిపోతూ వున్నారు అన్నారుగూడెం అసలు ఏం జరుగుతుంది వివరాల్లోకి వెళితే అంతుచిక్కని ఆవేదనలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు ఆ గ్రామంలో సెక్రెటరీ ఆ గ్రామానికి వచ్చి 7 8 నెలలు మరియు సంవత్సరంలోపు గడుస్తున్నా కూడా ఎటువంటి దోమల మందు కొట్టడం గానీ చెయ్యలేదని డ్రైనేజీలు క్లీనింగ్ చేయకపోవడం వల్ల రోడ్లమీద పెద్ద పెద్ద రాళ్లు డ్రైనేజీలలో చెత్తాచెదారం బాటిల్లతో నిండి ఉండడం మురువు నీరు స్టాక్ గా ఉండడంతో వాటిపైన మలేరియా దోమలు ఫైలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు అదేవిధంగా కొందరు అనారోగ్యంతో హాస్పిటల్కు తిరుగుతూ అనారోగ్య పాలవుతున్నారని అక్కడున్న ప్రజలు తమ బాధలతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు డ్రైనేజీలలో భయంకరమైనటువంటి మురుగునీరు బాటిల్లు చెత్తాచెదారంతో ఎక్కడ చూసిన దర్శనమిస్తున్నాయి అక్కడ నీళ్లు స్టాక్ ఉండటం వలన దోమలు గుడ్లు పెట్టే అధిక సంఖ్యలో దోమలు విస్తరించి ప్రమాదకరమైనటువంటి ప్రాణహాని మరియు ప్రాణాపాయ స్థితి ఏర్పడే పరిస్థితిలో ఉన్నాయని అక్కడున్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారనీ ప్రజలు ఆరోపిస్తున్నారు అక్కడ ఉన్నటువంటి సెక్రటరీ అక్కడ పారిశుధ్య లోపం పై ఎటువంటి స్పందన లేకుండా ప్రజలకు స్వచ్ఛతమైన స్పెషల్టీస్ కల్పించకుండా అధికార యంత్రాంగం నిద్రమత్తులో ఉండడాన్ని ప్రజలు బాధలతో కన్నీరు అవుతున్నారు అక్కడున్నటువంటి ప్రజలు రోడ్లపై పులివిల్సులు వేసుకొని పోయినా కూడా అక్కడ అధికారులు పట్టించుకోలేనటువంటి పరిస్థితి కొన్ని ఏరియాలలో వాటర్ స్టాకు ఉన్న ప్రాంతాలలో వాటిపైన మట్టి పోయించి బ్లీచింగ్ చల్లడం వంటి పరిస్థితులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అక్కడున్నటువంటి అధికారులకు తెలియజేసిన కూడా ఎటువంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమైన విషయాలు చర్చించుకుంటున్నారు లోకల్ లో ఉన్నటువంటి సర్పంచి కార్యకర్తలు కూడా దీనిపైన స్పందించి ప్రక్కన ప్రజలకు పారిశుధ్య లోపంపై చర్చిచేసి కావలసినటువంటి స్పెషల్టిస్ కల్పించి అక్కడ ఉన్నటువంటి డ్రైనేజీలు క్లీనింగ్ చేయించి ప్రభుత్వఅధికారులు ఆదేశానుసారంగా బ్లీచింగ్ చల్లడం డ్రైనేజీ క్లీనింగ్ చేయడం దోమలు మందు కొట్టించడం ఇవన్నీ చేయించాలని ఎక్కడున్నటువంటి ప్రజలు కోరుతున్నాడు అక్కడ ఉన్న గ్రామ పంచాయతీకి వస్తున్నటువంటి గ్రాండ్లు ఎక్కడికి పోతున్నాయని గ్రామపంచాయతీలోను నిధులతో ఎందుకు అక్కడ పారిశుద్ధాన్ని శుభ్రం చేయట్లేదని అక్కడున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తల్లాడ మండలంలో ఉన్నటువంటి ఎం పీ ఒ తెలియజేసినా కూడా స్పందించినటువంటి పరిస్థితి ఉందని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో పారిశుద్ధతను నిర్మూలించాలని అక్కడున్న ప్రజలు అధికారులను అడిగితే వాళ్లపైన టార్గెట్ చేసి వాళ్ళని ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రజలు తమ బాధలను వెళ్ళబుచ్చుతూ కన్నీరు వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికార యంత్రాంగం కళ్ళు తెరిచి అన్నారుగూడెం ఉన్నటువంటి పారిశుధ్యన్ని సవరించి డ్రైనేజీలు క్లీనింగ్ చేయించి దోమలు ముందు కొట్టించి బ్లీచింగ్ ప్రమానుసారంగా చల్లి ప్రజలకు స్వచ్ఛతను శుభ్రతను కల్పించాలని అక్కడున్న ప్రజలు కోరుతున్నారు నిర్లక్ష్యం వహించిన అధికారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**ఇదంతా కామనే అంటున్న అధికారులు**

మండలాల్లో గ్రామాలలో కొందరు అధికారులు ఆదిపత్య ధోరణిలో వ్యవహరిస్తూ ప్రజల సమస్యలపై స్పందించి పట్టించుకోకుండా ఇష్టరాజ్యంగా గ్రాండ్లను దుర్వినియోగం చేస్తూ గ్రామపంచాయతీకి వచ్చే పనులు ఫండ్స్ కూడా దుర్వినియోగం చేస్తూ గ్రామములో ఉండాల్సినటువంటి స్వచ్ఛత లేకుండా ఇటువంటి దారుణమైనటువంటి పరిస్థితుల్లో ఉండడాన్ని ప్రజలు కన్నీరుతో తమ బాధలను వ్యక్తపరుస్తున్నారు గ్రామంలో ఎటు చూసినా డ్రైనేజీ కాలములలో నీరు ప్రవహించకుండా నిలిచిపోవడంతో అక్కడ దోమల విచ్చలవిడిగా గుడ్లు పెట్టి వందల సంఖ్యలో దోమలు ఇళ్ళలోకి ప్రవేశించి చిన్నపిల్లలు సైతం పెద్దవాళ్ళను కొట్టడం వలన దోమ కాటుకు తెలియనటువంటి వారు అనారోగ్య పరిస్థితులతో విశ్వ జ్వరాలతో అనారోగ్యం పాలవుతూ హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నామని కష్టపడి కూలినాలు చేసుకున్న నాలుగు పైసలు హాస్పిటల్ కి పెట్టే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**గ్రామపంచాయతీ అధికారులు స్వచ్ఛ గ్రామంగా ఎందుకు పనిచేయట్లేదు**

అన్నారు గూడెంలో ప్రజల పట్ల అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అందుకని డ్రైనేజీలలో విచ్చలవిడిగా నిలిచిపోవడంతో ఆ నీటిపై కంపు వాసనలు వాటర్ మలేరియా ఫైలేరియా బోదకాలు డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టే అధిక సంఖ్యలో దోమలను ఉత్పత్తి చేయడం వలన ఆ గ్రామాలలో నివసించే ప్రజల దోమ కాటుకు గురై హాస్పిటల్ పాలతో అనారోగ్యంతో కూలీనలు చేసి సంపాదించడం డబ్బు హాస్పటల్ పాలవుతుందని కష్టపడిన డబ్బు కూడా తినడానికి కూడా నోచుకోలేని పరిస్థితి ఏర్పడుతున్నది అని ప్రజలు తమ బాధలు వ్యక్త పరుస్తున్నారు అధికారులు ఇకనైనా మేల్కొని డ్రైనేజీ వాటర్ ను ప్రవహించే విధంగా చూడాలని సరియైన క్రమంలో దోమల మందు కొట్టించి బ్లీచింగ్ చల్లిస్తూ గ్రామ రహదారులపై మూలమంపుల దగ్గర చెట్లను కొట్టించాలని గ్రామ స్వచ్ఛతకు అధికారుల సహకరించాలని ప్రజలు ఆరోపిస్తున్నారు

**ప్రభుత్వ గ్రాంట్లు రాలేదా గ్రామ పంచాయతీ పన్నులు ఫండింగ్ లేదా**

గ్రామపంచాయతీలో పనుల రూపంలో వచ్చే ఫన్నీ లేదా ప్రభుత్వ గ్రాండ్ లు రాలేదా? ఎందుకు పనిచేయట్లేదు అది కాళ్ల ఎందుకు స్పందించట్లేదు మా గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రజలు వ్యక్తపరుస్తూ అధికారులు ఇకనైనా మాకు స్పందించి పనిచేయకపోత రాలేదు చూస్తున్న అంటున్న ప్రజలు కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి తమ బాధలను తెలియజేసి పనిచేయుచుకుంటాం అంటున్న ప్రజలు అధికారులు మేలుకొని గ్రామ స్వచ్ఛత కొరకు పనిచేయాలని ప్రజల బాధలు వ్యక్త పరుస్తున్నారు

# ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

**-లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి**
**ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలి**
**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.**



**(కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్/సామజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి)మార్చి-28**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ప్రారంభించిన ఇండ్లను పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు సిద్ధమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులు తుమ్మనవేణ రజిత,కుంటు రాధతో మాట్లాడారు.ఇంటి నిర్మాణానికి ఇప్పటివరకు అయిన ఖర్చు,ప్రభుత్వం నుండి వచ్చిన బిల్లులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.గృహ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకొని పూర్తి లబ్ధి పొందాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా హౌసింగ్,పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు.వారికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించాలని అన్నారు.ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు.మోడల్ గ్రామాలు,మొదటి మొదటి దఫాలో ఎంపికైన లబ్ధిదారుల ఇండ్లు నూరు శాతం పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు సంచాలకులు శ్రీనివాస్,డి.ఈ వెంకటరమణ, ఏ.ఈ శ్రీజ,తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో మల్హోత్రా,నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# కామినేని హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం

**తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేసిన వాలంటీర్లు**




**హైదరాబాద్, మార్చి28, సామాజిక తెలంగాణ:-**
సరస్వతి నగర్ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ కమ్యూనిటీ భవనంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్స్ ఎల్బీనగర్ వారి సౌజన్యంతో సరస్వతి నగర్ వాసులకు, సమీప కాలనీల వాసుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, హెచ్చి, బీపీ, షుగర్, కాళ్ళనొప్పులు, జనరల్ మెడిసిన్, ఈసీజీ, కంటి పరీక్షలు వంటివి నిర్వహించడం జరిగింది. అదేవిధంగా తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ బ్లడ్ బ్యాంక్ హెచ్ఓడి డాక్టర్ వివేకానంద, సరస్వతి నగర్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ధర్మారావ్, జనరల్ సెక్రటరీ మురళి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది డాక్టర్ చల్లా కోటయ్య, కామినేని పిఆర్వో యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నవ భారత్ డిగ్రీ పీజీ కళాశాల లో తేజోత్సవ్ టు కే 2626 ఈ వెంట్










**భువనగిరి,మార్చ్ 28 సామాజిక తెలంగాణ**
భువనగిరి పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ ఒ పీ.జి కళాశాల లో తేజోత్సవ్ టు,కే 26 కార్యక్రమాన్ని ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహిచడం జరిగింది.ఇందులో భాగంగా సీనియర్ విద్యార్థులు జూనియర్స్ కు తమ కళాశాల యొక్క గొప్ప తనాన్ని , చరిత్రను వివరిస్తూ స్వాగతం పలికారు,అలాగే జూనియర్ విద్యార్థులు సీనియర్స్ కు వీడుకోలు,పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిదులుగా కళాశాల చైర్మెన్ డా,సుకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మెరిట్,మార్కులతో పాటుగా నాలెడ్జ్ కూడా ఉన్నట్లైతే ఏదైనా సాధించ గలరని విద్యార్థులకు తెలియ జేశారు. అదే విధంగా,కళాశాల కరస్పాండెంట్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ,విద్యారులు భవిష్యత్ లో గొప్ప స్థాయి కి చేరాలంటే కష్టం తొ కాకుండా ఇష్టం తొ చదివితే ఉన్నత స్థాయికి వెళ్లి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలను సంపాదించి పెట్టగలరని తెలియజేశారు. అలాగే డైరెక్టర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ, యువత ప్రయత్నిస్తే సాధించనిది ఏది అనేది ఉండదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్,ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ యువత ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ మార్గంలో శ్రమిస్తే జీవితంలో గొప్ప వ్యక్తులుగా స్తిరపడి వారి తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరగలరని విద్యార్థులకు తెలియజేశారు మరియు కళాశాల డైరెక్టర్ శ్రావణి రెడ్డి,మాట్లాడుతూ విద్యార్థులు చెసినా కూచిపుడి,భరత నాట్యమ్ లను కొనియాడారు అనంనం తరం,విద్యార్థులు ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చాల గొప్పగా అలరించారు.ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్లేష్ అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్, అధ్యాపకులు పద్మ శ్రీధర్ వెంకన్న,సంతోష్, స్పందన భావిక,ధరణి,శ్రీకాంత్ శ్రవణ్,సునీల్,రఫీ ప్రసన్న మౌనిక, వెంకటేశ్ పరిపూర్ణ లైబ్రరీయన్ నరేందర్,ఫుల్ చంద్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# చెరుకు సరోత్తశీ రెడ్డికి పరామర్శ



**మంచిర్యాల మార్చి 28, (సామాజిక తెలంగాణ):**
చెన్నూరు నియోజకవర్గంలోని భీమరంకు చెందిన చెరుకు సరోత్తమ్ రెడ్డి హైదరాబాదులోని ప్రైవేటు హాస్పటల్లో బైపాస్ సర్జరీ జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక,ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శనివారం హాస్పిటల్ కి వెల్లి సరోత్తం రెడ్డిని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# మెట్‌పల్లిలో మెగా ఆరోగ్య శిబిరం విజయవంతం



జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి
జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మెగా ఆరోగ్య శిబిరం ప్రజల విస్తృత స్పందనతో విజయవంతంగా పూర్తైంది. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, 4వ వార్డు కౌన్సిలర్ పందిరి రమేష్ ప్రారంభించారు. శిబిరంలో జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్స్,గైనకాలజీ–ప్రసూతి, పిల్లల వైద్యం, కంటి మరియు దంత విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని ప్రజలకు సేవలు అందించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకొని అవసరమైన చికిత్సలు, సూచనలు పొందారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహించిన ఈ శిబిరం ప్రజలకు చేరువైన వైద్య సేవలకు ఒక ఉదాహరణగా నిలిచింది. కార్యక్రమం విజయవంతం కావడంలో వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది కీలక పాత్ర పోషించారు. మండల వైద్య అధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి శిబిరం విజయవంతంగా పూర్తైనట్లు తెలిపారు.

# సంతులాల్ పోడ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని 5వ, వార్డు సి సి రోడ్డుకు ప్రారంభోత్సవం చేసిన స్థానిక పాలకవర్గం

### ఇచ్చిన మాటను నిలబెట్టుకున సర్పంచ్ గుగులోత్ మణి



సామాజిక తెలంగాణ బయ్యారం న్యూస్ మర్చి 28
ఈరోజు పంతులాల్ పోడ్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని వాడలో గ్రామపంచాయతీ ఎన్నికల హామీలో భాగంగా కాలనీవాసుల 30 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ 5వ వార్డు లొ ఎంపీ పోరిక బలరాం నాయక్ గారి 5లక్షలరూపాయల ఎంపీ నిధులతో ఎమ్మెల్యే కోరం కనకయ్య పూర్తి సహకారం తో మాట తప్పని మడమ తిప్పని దమ్మున్న నాయకుడు స్థానిక పాలక వర్గం ఈరోజు సీసీ రోడ్ ను ప్రారంభించడంతో ఆ ఏరియా నివాసులు హర్షం వ్యక్తం చేశారు . ఆ ఏరియా నివాసులు 30ఏళ్ల కల నెరవేరడంతో కాలనీవాసులు ఆ పరిధి నివాసులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పాలకవర్గం సర్పంచ్ గుగులోతు మణి ఉప సర్పంచ్ మట్ల కిషోర్ వార్డ్ మెంబర్స్ గుగులోతు లచ్చిరాం భూక్యా శివ భూక్యా లక్ష్మణ్ బానోత్ చాంప్ల బోడ గంగ గుగులోత్ అచ్చమ్మ చందవత్ రమణ గ్రామ సెక్రెటరీ గ్రామ కారోబార్ గ్రామ పెద్ద మనుషులు పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సీతారాముల కళ్యాణం శోభాయాత్ర



(కరీంనగర్ తిమ్మాపూర్ మండలం/సామాజిక తెలంగాణ పత్రిక ప్రవీణ్ రెడ్డి)మార్చి–28 కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణా కాలనీ 8వ వార్డు ఉపజ్ఞ హోమ్స్ లో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఉపజ్ఞ హోమ్స్ కాలనీ వాసులు పురోహితులు గౌరీ శర్మ ఆధ్వర్యంలో శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ,శ్రీ సీతారాముల వారి కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం జరిగిన ఈ మహోత్సవంలో కాలనీ వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి,శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు తమకు ఉండాలని భక్తులు,మహిళలు ఒడి బియ్యం సమర్పించి తమ మొక్కులను సమర్పించారు. శ్రీ సీతారాముల వారి ఆశీస్సులతో కాలనీ వాసులు అందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కాలనీ వాసులు ఆ స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సాయంకాలం శ్రీ సీతారాముల వారి శోభాయాత్రను మహిళలు కోలాటాలతో,నృత్యాలతో డప్పు చప్పుల్ల మధ్య శ్రీరాముని శోభాయాత్రను కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమోషన్లు అమలు చేయాలి


### సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి రాజేందర్



మందమర్రి మార్చి 28: (సామాజిక తెలంగాణ): సింగరేణిలో పేదల నిర్వహిస్తున్న మైన్ స్టాఫ్ మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులకు ప్రమోషన్లను అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం ఏరియా లోని కేకే 5 గనిలో విధులు నిర్వహిస్తున్నమైనింగ్ స్టాఫ్ సిబ్బందిని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న జేఎంఈటీ లకు సమయానికి రావాల్సిన సీనియర్ మైనింగ్ సర్దార్ ప్రమోషన్లు ఇవ్వడం లేదని అలాగే సీనియర్ మైనింగ్ సర్దార్ చేస్తున్న వారికి ఖాళీలను సాకుగా చూపి ఓవర్మెన్ ప్రమోషన్లు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారన్నారని యాజమాన్యం తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దీనివలన మైనింగ్ స్టాఫ్ సిబ్బందికి రావాల్సిన ప్రమోషన్లు ఇంక్రిమెంట్ కోల్పోయి ఆర్థికంగా నష్టం కలుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమయానుకూలంగా ప్రమోషన్లు రాకపోవడంతో బీటెక్ అర్హతలు ఉన్నవారు అండర్ మేనేజర్ పరీక్ష రాయడానికి అర్హత కోల్పోతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు,అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తు బొగ్గు ఉత్పత్తికి తోడ్పాటు అందిస్తున్న మైనింగ్ స్టాఫ్ సూపర్వైజింగ్ సిబ్బందిని చిన్నచూపు చూడకుండా వారికి రావాల్సిన ప్రమోషన్లను సమయానికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు బ్రాంచ్ ఇంచార్జ్ బండారి తిరుపతి,నాయకులు పాటు వెంకట సాయి, శ్రీకాంత్,ప్రశాంత్, అఖిలేష్, వంశీ, ప్రశాంత్,అజయ్, తదితరులు,పాల్గొన్నారు.

# అర్హులైన పేదవానికి సొంత ఇంటి కలను కాంగ్రెస్ పార్టీ సాకారం చేస్తుంది

### రావిర్యాల గ్రామ సర్పంచ్ ధీమ నీలయ్య
### ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ
### లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇ ల్లు మంజూరు పట్టా అందజేత



సామజిక తెలంగాణ, మార్చి 28, జిల్లేడు చౌదరిగూడెం.
ప్రతి నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను సాకారం చేస్తుందని రావిరాల సర్పంచ్ ధీమ నీలయ్య ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో అన్నారు. శనివారం మండల పరిధిలోని రావిరాల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమిపూజ చేసి, లబ్ధిదారునికి ఇళ్ల పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధీమ నీలయ్య మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి పేద వాడికి ఇల్లు లేని లోటును తీర్చిన గొప్ప ముఖ్యమంత్రియని కొనియాడారు. గత ప్రభుత్వంలో పేదవారికి ఇల్లు మంజూరు చేయకుండా కాలయాపన చేసి నేడు అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని వారు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అతి తక్కువ కాలంలోనే ప్రతి గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లులేని లోటును లేకుండా చేస్తున్న గొప్ప ప్రభుత్వమని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశంసించారు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుధాకర్ , ఉపసర్పంచ్ జంగయ్య ఇంద్రమ్మ కమిటీ సభ్యులు రామకృష్ణ,భాస్కర్, వార్డ్ మెంబర్లు ,సుధాకర్ నరసింహులు, తాజుద్దీన్, మౌలాన్ ,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన

### మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్
### వేసవి త్రాగినీటి ఎద్దడి పై ప్రత్యేక దృష్టి





సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మార్చి 28
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ రూ. 54.75 కోట్లుబిప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం వేసవి తాగునీటి ఎద్దడి పై ప్రత్యేక దృష్టి అవసరమైతే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి సహకారంతో నిధులు మంజూరు చైర్ పర్సన్ మోదుగాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు మునిసిపల్ చైర్ పర్సన్ మోదుగాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షుడు నిర్వహించిన వార్షిక బడ్జెట్ సమావేశం విజయవంతంగా ముగిసింది. 2026బి27 ఆర్థిక సంవత్సరానికి గాను వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 54 కోట్ల 75 లక్షల బడ్జెట్ని ప్రవేశపెట్టిన కౌన్సిల్ ఆమోదం పొందింది. సమావేశంలో చర్చించిన కీలక అంశాలు: తాగునీటి సమస్యల పరిష్కారం: అమృత్ మిత్ర ప్రాజెక్టు కింద చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదిక న పూర్తి చేయాలని, తద్వారా పట్టణంలో ఉన్న నీటి కొరత తీర్చాలని కౌన్సిలర్లు చైర్ పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. స్వేచ్ఛ భారత్ నిధులు: స్వేచ్ఛ భారత్ మిషన్ కింద కేటాయించిన బడ్జెట్ని ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి మరియు పట్టణ పారిశు ద్ధం మెరుగుదలకు వినియోగించాలని తీర్మానించారు. వేసవి కార్యచరణ; రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కౌన్సిల్ నిర్ణయించింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి సహకారంతో చౌటుప్పల్ అభివృద్ధికి కావలసిన అదనపు నిధులు మంజూరు చేయించుకుంటామని హామీ ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి వేసవి తాగునీటి ఇబ్బందులను అధిగమిస్తా మని పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్ రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు అందరూ పాల్గొన్నారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వరలక్ష్మి వారు బడ్జెట్ సంబంధించిన కాపీలను చదివి వినిపించడం జరిగింది. వీరితోపాటు ఏఈ సతీష్ కుమార్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్. ఓ. అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. అభివృద్ధి పనుల కేటాయింపు పై తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ బడ్జెట్ సమావేశాన్ని ముగించారు.

# పటిష్టంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు

**జిల్లావ్యాప్తంగా 413 కేంద్రాల ఏర్పాటు..
ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలి...
కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు
పాటించాలి..లి అకాల ,వడగండ్ల వర్షాల పట్ల
అప్రమత్తంగా ఉండాలి
రైతులు దళారులను ఆశ్రయించ వద్దు..
జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్..**






పాపన్నపేట, (మెదక్) సామాజిక తెలంగాణ మార్చి:28
యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారుల ఆదేశించారు.
శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై, వ్యవసాయ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ, రవాణా, రైస్ మిల్లర్ అసోసియేషన్ యాజమాన్యాలతో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు లో రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. ప్రభుత్వశీ ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 ,సాధారణ రకానికి 2,369 గా నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని పిలుపునిచ్చారు. యాసంగి సీజన్ కు 4’45’466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో ఐకెపి 154, పిఏసిఎస్ 224, డీసీఎంఎస్ 9, ఎఫ్ పి ఓ 26 , మొత్తం 413 కేంద్రాలు ప్రారంభం కానున్నాయి అన్నారు.రైతుల వద్ద ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామన్నారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. వడగండ్లు, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరైన తేమశాతాన్ని నమోదు చేసి, ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనలలో సమస్యల తలెత్తితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డిఓ రమాదేవి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి... దేవ్ కుమార్.. జిల్లా సివిల్ సప్లై అధికారి. నిత్యానంద్ , సివిల్ సప్లై మేనేజర్. జగదీష్. ట్రాన్స్పోర్ట్ అధికారినీ.. శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవకులకు ఉగాది పురస్కారాలు

**అందజేసిన పొదిల ఫౌండేషన్
వ్యవస్థాపకులు డాక్టర్ పివి రమణ**



హైదరాబాద్, మార్చి28, సామాజిక తెలంగాణ:-
తెలుగు సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు స్వచ్ఛంద సేవకులకు కళాకారులకు పొదిల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల కార్యక్రమం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక తెలంగాణ (ప్రముఖ తెలుగు దినపత్రిక) ఎస్ 10 న్యూస్ ఛానల్ సిఎండి డాక్టర్ పివి రమణ, డైరెక్టర్ గడుసు నరసింహ, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్యావరణ మిత్ర అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్, అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎం అశోక్, అబ్రహం, పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారి కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కాన్సెప్ట్ నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పివి రమణ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో పత్రిక ఎంతో ఉన్నత విలువలను కాపాడుతూ ముందుకు వెళ్తోంది అన్నారు అదేవిధంగా సామాజిక స్పృహతో సామాజిక చైతన్యం కోసం స్థానిక సమస్యల పరిష్కార కోసం ప్రజలకు ప్రభుత్వానికి సారథిగా సామాజిక తెలంగాణ ముందుకు వెళ్తోంది అన్నారు. అదేవిధంగా సామాజిక సేవ కోణంలో పొదిల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమాలకు తోడ్పాటు లభిస్తే ఇంకెందుకు మేలు చేయగలమన్నారు. తమ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమాజానికి గర్వకారణం - డా. చిలకల శ్రీనివాస్ యాదవ్‌కు అంతర్జాతీయ డాక్టరేట్ సత్కారం






సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మార్చి 28
తెలంగాణ చెందిన ప్రముఖ విద్యావేత్త, సమాజ సేవకుడు డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ గారికి అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గౌరవం లభించింది. అమెరికాలోని ఇంటర్నేషనల్ డే స్ప్రింగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ వారు విద్యా మరియు సామాజిక సేవ రంగాలలో ఆయన చేసిన అప్రతిహత సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యా విస్తరణకు శ్రీనివాస్ యాదవ్ గారు చేసిన కృషి విశేషం. పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక విద్యాసంస్థలను స్థాపించి, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. ఒక మంచి గురువుగా మాత్రమే కాకుండా, మార్గదర్శకుడిగా యువతకు ఆదర్శంగా నిలిచారు. సామాజిక సేవలో కూడా ఆయన విశేష సేవలు అందిస్తున్నారు. ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. యాదవ సమాజ అభివృద్ధికి, యువతలో చైతన్యం తీసుకురావడంలో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయం. ఈ గౌరవ డాక్టరేట్ ఆయన వ్యక్తిగత విజయమే కాకుండా, యాదవ సమాజానికి మరియు ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, సామాజిక నాయకులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ యాదవ్ గారు మాట్లాడుతూ,“ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను పెంచింది. భవిష్యత్తులో ఇంకా ఎక్కువగా విద్యా, సామాజిక సేవలో పనిచేసి సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేస్తాను” అని తెలిపారు.

## పొదిల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పురస్కారాల కార్యక్రమం

**ఉత్తమ సేవకులకు ఉగాది పురస్కారాలు అందజేసిన పొదిల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక తెలంగాణ ఎస్ 10 న్యూస్ ఛానల్ సిఎండి డాక్టర్ పి వి రమణ**



హైదరాబాద్, మార్చి28, సామాజిక తెలంగాణ:-
పొదిల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న పాత్రికేయ మిత్రులకు న్యూస్ చానల్స్ ప్రతినిధులకు అదే విధంగా ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు కళాకారులకు ఉగాది పురస్కారాలను సామాజిక తెలంగాణ ఎస్ 10 న్యూస్ ఆధ్వర్యంలో సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ పివి రమణ అవార్డులను డైరెక్టర్ గడుసు నరసింహ మరియు ముఖ్య అతిథులతో కలిసి ఉగాది పురస్కారాలను బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా విభాగంలో సీనియర్ జర్నలిస్ట్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదటి తెలంగాణ పేరుతో ప్రచురితమైన పత్రిక సామాజిక తెలంగాణ అన్నారు సామాజిక న్యాయం కోరుతూ స్థాపించిన సామాజిక తెలంగాణ పత్రిక దినదిన ప్రవర్తమానంగా ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ నేటి ఆధునిక ప్రపంచంతో పోటీపడుతూ మేటి పత్రికగా వెలుగొందుతున్న సామాజిక తెలంగాణ అదేవిధంగా సమాజ సేవలో నిరంతరం నిరుపేదల కోసం కృషి చేస్తూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పొదిల ఫౌండేషన్ సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సామాజిక స్పృహతో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నృత్యాలు చేసిన చిన్నారులకు శుభాభినందనలు తెలియజేశారు పాత్రికేయ మిత్రులు ఎన్జీవో మిత్రులు వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందిస్తూ ఉగాది పురస్కారాలు అందుకుంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు

## వరుస వివాదాల్లో నకిరేకల్ ఎక్సైజ్ సీఐ మల్లయ్య




నకిరేకల్ మార్చి 28 సామాజిక తెలంగాణ దినపత్రిక
నకిరేకల్ ఎక్సైజ్ సిబ్బందిపై శాలిగౌరారం మండలం ఊట్కూరుకు చెందిన గీత కార్మికుడి తీవ్ర ఆరోపణలు తాటి చెట్లు ఎక్కి వస్తుండగా ఎక్సైజ్ సిబ్బంది వచ్చి కల్లు తాగారు: గీత కార్మికుడు రాంమూర్తి మరో బాటిల్ లో కల్లు నింపమని ఆదేశించారు ఎక్సైజ్ పోలీసులం అని చెప్పడంతో కొంత కల్లు పోశాను బాటిల్ నిండా పోయాల్సిందే అంటే తప్పని పరిస్థితుల్లో పోశాను మర్నాడు కార్యాలయానికి రావాలని మరో వ్యక్తితో ఫోన్ చేయించారు ఊట్కూరు కు వచ్చినందుకు ఖర్చులు నన్నే భరించాలని అన్నారు జైలుకు అయినా పోతా కానీ ఖర్చులకు డబ్బులు ఇచ్చేది లేనే లేదు: గీత కార్మికుడు మా సిబ్బంది ఎవరిని డబ్బులు అడగలేదు, కల్లు తాగలేదు: ఎక్సైజ్ సీఐ మల్లయ్య

## గడ్డికట్టల మిషన్ లో పడిన చేయి తీవ్ర గాయాలు వెంటనే స్పందించిన 108 అంబులెన్స్.





నకిరేకల్ మార్చి 28 సామాజిక తెలంగాణ దినపత్రిక
శుక్రవారం రాత్రి సమయంలో దోనకల్ గ్రామంలో పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు చేయి గడ్డి కట్టలు కట్టల మిషన్ లో పడడంతో శనిగూడేం చెందిన మర్రి రమేష్ వయస్సు.36 సం.లు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన నల్గొండ టౌన్ 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన బాదితుడికి వెంటనే ప్రథమ చికిత్స అందిస్తూ నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఆశా వర్కర్స్ ను అక్రమ అరెస్టులను కండిచండి

ప్రజాపాలన పేరుతో దొరల పాలను కశిడిశీచండి





సామాజిక తెలంగాణ దినపత్రిక కీసర మార్చి 28

కె. ఉన్ని కృష్ణన్,
సహాయ కార్యదర్శి
సి. ఐ. టీ. యు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

ఆశ వర్కర్లు చలో హైదరాబాద్ ఈరోజు ధర్నా కు పోతుంటే, కుషాయిగూడ , మల్కాజ్గిరి బాలానగర్, సూరారం, షాపూర్నగర్, కీసర, జవహర్ నగర్,షామీర్పేంట్, ఉప్పల్,అల్వాల్, మేడ్చల్,కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టుచేసి పోలీస్ స్టేషన్లోపెడుతున్నారు. కొంతమందిని మధ్య రాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో పెట్టినారు ఈ అక్రమ అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగిపోవు నీవు ఎంత అరెస్టు చేపిస్తే నీ ప్రభుత్వం అంతా తొందరగా కూలిపోతుంది అది గుర్తుంచుకో ఇప్పటికి రాత్రి 9 గంటల నుంచి వందలాది మందిని అరెస్ట్ చేసి ఆడవాళ్ళని చూడకుండా పోలిటేషన్లో పెట్టించినావు ఆశ వర్కర్లు గొంతెమ్మ కోరికలు ఏం కోరారు లేదు మా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఫిక్స్ వేతనం 18000 ఇస్తాం వంఉ పిఎఫ్ అన్ని సౌకర్యాలు కల్పిస్తాం మమ్మల్ని గెలిపించండి అని మా టెంట్ల దగ్గరికి వచ్చి మా కాళ్లు పట్టుకున్నావు ఇప్పుడేమో మమ్మల్ని తీసుకుపోయి పోలీస్ స్టేషన్లో పెట్టిస్తున్నావు ఓడలు ఉన్నంతసేపు ఓడ మల్లయ్య అన్నట్టుగా నీ ప్రభుత్వం వెళ్తున్నావు త్వరలోనే గుణపాఠం చెప్తాం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాను

# ఘనముగా శ్రీరామనవమి ఉత్సవాల ముగింపు కార్యక్రమం





సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మార్చి 28

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈరోజు శ్రీ శ్రీ సీతారామ చంద్రస్వామి లక్ష్మణ హనుమంతులకు చక్రస్నానంతో శ్రీరామ నవమి ఉత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈరోజు ఉదయం 11 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిన్నటి రోజు కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించుకుని స్వామివారి ఉత్సవమూర్తులను శ్రీ సీత రామ లక్ష్మణ హనుమంతుల వారి విగ్రహాలను చక్రస్నానం చేయించి తిరిగి గర్భగుడి ప్రవేశం చేయడం జరిగింది. ఇది కార్యక్రమంలో శ్రీరామనవమి ఉత్సవం ముగింపు జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుర్రం వెంకటేశం పరకాల వెన్నెల రవి గౌడ్ తూర్పాటి నరసింహ గుజ్జులసురేందర్ రెడ్డి, సామిడి రాఘవరెడ్డి,బొడిగె బాలకృష్ణ మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్ కాసుల వెంకటేష్ గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి నల్ల చంద్రశేఖర్, శ్రీ సీతారామచంద్ర స్వామి చక్రస్నాన కార్యక్రమాన్ని నిర్వహించిన వేద పండితులు శ్రీ పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా గార్లచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



సామాజిక తెలంగాణ న్యూస్ మార్చి28

ములుగు: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ మరియు అదనపు కలెక్టర్ మహేందర్ జీ పాల్గొని 'తెలుగు పరాభవ నామ సంవత్సర' నూతన డైరీని ఆవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధి బాదం ప్రవీణ్ కలెక్టర్‌ను కలిసి రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా మిల్లింగ్ ప్రక్రియ, ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న ఇబ్బందులు మరియు చెల్లింపుల జాప్యం వంటి అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

# ఉత్తమ సేవకులకు ఉగాది పురస్కారాలు అందజేసిన పొదిల ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పివి రమణ

మోతె సామాజిక తెలంగాణ న్యూస్ మార్చి28, (ప్రతి నిధి )ఆర్కే నాయక్



తెలుగు సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు స్వచ్ఛంద సేవకులకు కళాకారులకు పొదిల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల కార్యక్రమం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారాలను ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక తెలంగాణ (ప్రముఖ తెలుగు దినపత్రిక) ఎస్ 10 న్యూస్ ఛానల్ సిఎండి డాక్టర్ పివి రమణ, డైరెక్టర్ గడుసు నరసింహ, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్యావరణ మిత్ర అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్, అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు ఎం అశోక్, అబ్రహం, పవన్ జర్నలిస్ట్ ఆర్కే నాయక్ డి అనిత ఆర్కే నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారి కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కాన్సెప్ట్ నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పివి రమణ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో పత్రిక ఎంతో ఉన్నత విలువలను కాపాడుతూ ముందుకు వెళ్తోంది అన్నారు అదేవిధంగా సామాజిక స్పృహతో సామాజిక చైతన్యం కోసం స్థానిక సమస్యల పరిష్కార కోసం ప్రజలకు ప్రభుత్వానికి సారథిగా సామాజిక తెలంగాణ ముందుకు వెళ్తోంది అన్నారు. అదేవిధంగా సామాజిక సేవ కోణంలో పొదిల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమాలకు తోడ్పాటు లభిస్తే ఇంకెందుకు మేలు చేయగలమన్నారు. తమ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలి

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



అక్షర వేదం/ వనపర్తి: మార్చి 28 :

విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఎదురయ్యే ఆటంకాలతో నిరుత్సాహానికి గురి కావద్దని పట్టుదలతో చదివి లక్ష్యానికి చేరుకోవాలని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి లోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ లోవార్షిక సాంస్కృతిక సమావేశ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు. చిన్నారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించగలుగుతే ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు కూడా నేర్పించండి అని ఉపాధ్యాయులకు సూచించారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంట్లో పిల్లలకు తెలుగులోనే మాట్లాడే విధంగా చూడాలని తెలుగు భాష తల్లి కన్నా గొప్పదని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, రీల్స్ కు దూరంగా ఉండి చదువుకోవాలని అప్పుడే మంచి ర్యాంకులు సాధిస్తారని సూచించారు. అంతేకాకుండా మానసిక ఉల్లాసానికి విద్యార్థులకు క్రీడలు, యోగ, జిమ్ లాంటి సాధనలు కూడా అవసరమని, అకాడమీ యాజమాన్యం విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, వనపర్తి కౌన్సిలర్స్ రమాదేవి, బండారి విజయలక్ష్మి , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు చాట్ల గట్టయ్య మాతృమూర్తి మృతి: కుటుంబ సభ్యులకు పరామర్శ



జ

మహాముత్తారం, మార్చి 28:

కమాన్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చాట్ల గట్టయ్య తల్లి గ చాట్ల కనకమ్మ చనిపోగా వరి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమర్శించడం జరిగింది

ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంపల్లి రాజయ్య మల్యాల తిరుపతి గడప కిష్టమూర్తి దాసరి గట్టయ్య పిల్లి చంద్రశేఖర్ నగునూరి నర్సయ్య గౌడ్ వెంగలి రాజయ్య బోనాల సత్యం ఎనగంటి మురళి మనోహర్రావు ఎనిగంటి ప్రభాకర్ రావు ఎనగంటి సత్యనారాయణ రావు కమ్మ గోని చేల్మయ్య గౌడ్ మహమ్మద్ యూసుఫ్ లల్లూ మట్ట రాజు మల్యాల చిన్న తిరుపతి నూతి కుమారస్వామి తాటికొండ శ్రీనివాస్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు

# మృతులకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



అక్షర వేదం/ వనపర్తి : మార్చి 28 :

పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన కీ"శే నగిరి రాములు ఆకస్మికంగా తుది శ్వాస విడిచారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డివనపర్తి పట్టణం మరికుంటకు చెందిన,కీ " శే" చీర్ల నెంబర్ మన్యం ఆకస్మికంగా తుది శ్వాస విడిచారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నరసింహ,బీచ్పల్లియాదవ్, జి రాములు, కుమార్ యాదవ్, మద్దిలేటి, వెంకటేష్, ఆంజనేయులు, ఎండ్ల రవి ,మోజీల రాములు, బుచ్చన్న, గట్టు నాయుడు, వెంకటేష్, చిర్ల శ్రీనివాసులు, కుమార్,భేదడి,చీర్లసుధాకర్ ,సూర్యనారాయణ గౌడ్, రవి, చిర్ల శాంతయ్య, గోపాల్ ,బాలకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ మథీన్ ని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



అక్షర వేదం /వనపర్తి/ మార్చి 28 :

వనపర్తి పట్టణం 23 వ వార్డుకు చెందిన సయ్యద్ మథీన్ కి చికిత్స తీసుకొని ఇంటికి వచ్చారు ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని అలాగే వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్,జోహేబ్ హుస్సేన్ ,ఇమ్రాన్, సయ్యద్ జమీల్, ఆరిఫ్ పాషా,యూసుఫ్, చిట్యాల రాము, అస్లాం,ముధసార్,అలీమ్ ,మోహన్, రాము, గఫార్ కార్యకర్తలు పాల్గొన్నారు. తదితరులు ఉన్నారు

# సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో మెరిసిన మహాముత్తారం బాలుడు

అక్షర వేదం/మహాముత్తారం, మార్చి 28:

మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ మహా ముత్తారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి తన ప్రతిభతో, తాజాగా విడుదలైన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఐదో తరగతి చదువుతున్న కట్ల శిశ్వాంత్ ఆరవ తరగతి ప్రవేశానికి అర్హత సాధించి ఆంధ్రప్రదేశ్‌లోని సైనిక్ స్కూల్లో సీటు పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనూ నాణ్యమైన విద్య అందిస్తున్నామని, దీనికి ఇదే నిదర్శనమని తెలిపారు. విద్యార్థి కట్ల శిశ్వాంత్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ





**నారాయణఖేడ్, మార్చి 28 సామాజిక తెలంగాణ**

ఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను శనివారం ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి అందజేశారు.
కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి అంజయ్యకు రూ,30,000లు,
చాకలి నిర్మలకు రూ,10,500లు,
కద్పల్ గ్రామానికి చెందిన బసిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డికి రూ,9,000లు,
గోసాయిపల్లి గ్రామానికి చెందిన చాకలి గోపాల్ కు రూ,38,500లు,
కల్హేర్ కు చెందిన పోచబోయిన బలరాంకు రూ,20,500లు,
అనంతసాగర్ గ్రామానికి చెందిన ఆకుల మల్లమ్మకు రూ,19,500లు,
పోతాన్ పల్లి(R) గ్రామానికి చెందిన నరసమ్మకు రూ,16,500లు,
హంగీర్గ గ్రామానికి చెందిన గైని రమేష్ కు రూ,42,000ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్,సంజీవ్ రావు పాటిల్,పండరి,మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి,సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,మాజీ సర్పంచులు బాలయ్య,రవీందర్, సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సంగప్ప,శ్రీనివాస్ గౌడ్, అంజిరెడ్డి,నాయకులు రామ్ రెడ్డి,పండరి, కుమ్మరి సాయిలు, రాములు,చంద్రశేఖర్ రెడ్డి, యాదవరావు, హనుమంత్ రెడ్డి, నర్సాగౌడ్, నర్సింలు, సాయిరెడ్డి,గోపాల్ రెడ్డి, బసవరాజ్ ముంబా,ప్రసాద్, మహేందర్ గౌడ్,ప్రభు గౌడ్,సాయిరాం తదితరులు ఉన్నారు.

# అనుమతులు లేకుండా మట్టి తరలించరాదు

**-ఇరిగేషన్ ఈఈ సుందర్**



**నారాయణఖేడ్,మార్చి 28 సామాజిక తెలంగాణ**

నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని చెరువుల నుండి అనుమతులు లేకుండా ఎవరైనా నల్లమట్టిని తరలిస్తే చర్యలు తప్పవని ఇరిగేషన్ ఈఈ సుందర్ తెలిపారు.శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ..చాలా గ్రామాలలో కొందరు వ్యక్తులు అక్రమంగా నల్లమట్టిని తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,ఇకముందు ఎక్కడైనా,ఎవ్వరైనా మట్టిని తరలిస్తున్నట్లు తెలిస్తే మట్టిని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని పోలీసులకు అప్పజెప్పడం జరుగుతుంది అన్నారు.మట్టి తవ్వడానికి అనుమతులు తీసుకున్నవారు కూడ జేసిబి,ఇటాచిలా సహాయంతో తవ్వడానికి వీలులేదని,కేవలం కూలీలతో మాత్రమే తవ్వించాలి అన్నారు.చెరువు కట్టకు 10 మీటర్ల దూరంలో తవ్వాలని, ఇష్టారీతినా కాకుండా కేవలం 3 ఫీట్ల లోతునుండి మాత్రమే మట్టిని తీయాలి అన్నారు.వ్యవసాయ భూములలోకి మాత్రమే మట్టిని తరలించాలని అట్లా కాకుండా ఇటుక బట్టీలకు తరలిస్తే చర్యలు తీసుకుంటాము అన్నారు.అనుమతులు లేకుండా నల్లవాగు ప్రాజెక్టు నుండి ఇతర ఏ చెరువు నుండి మట్టిని తవ్విన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రోడ్డు పనులు ప్రారంభించాలని
# మాజీ ఎమ్మెల్యే ధర్నా

**నారాయణఖేడ్,మార్చి 28 సామాజిక తెలంగాణ**

ఖేడ్ నుండి సిర్గాపూర్ మీదుగా మాసన్ పల్లి వరకు వెంటనే రోడ్డును ఏర్పాటు చేయాలని,పనులు వేగవంతం చేయాలంటూ శనివారం ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి సిర్గాపూర్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో మంజూరు చేయించిన రోడ్డును అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు.కాంగ్రెస్ పాలకులు రోడ్డును పూర్తి చేయకపోగా, కొన్నిచోట్ల రోడ్డును తవ్వి నిర్లక్ష్యంగా వదిలేయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయినా రోడ్డును నిర్లక్ష్యం చేస్తున్నారని హెద్దేవా చేశారు.ఇప్పటికైనా పనులు ప్రారంభించి వెంటనే పూర్తిచేయాలని లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని





హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్,మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు పాటిల్, సర్పంచ్ తుకారం, ఉప సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచులు భూమ్ రెడ్డి,సంజీవరెడ్డి, రవీందర్,బాలయ్య, బాలాజీ రావు,మాజీ ఎంపీటీసీలు శాంతాబాయి, రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు, యువత అధ్యక్షులు నర్సాగౌడ్, నాయకులు హనుమంత్ రెడ్డి,వసీం,జబ్బర్, మహేందర్ గౌడ్, ప్రసాద్, ప్రభుగౌడ్, సాయిలు, సాయిరాం, శ్రీనివాస్ రెడ్డి, ధర్మానాయక్,మహేందర్ గౌడ్, నారియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద అంత్యక్రియలకు గ్రామస్తుల చేయూత



**నారాయణఖేడ్,మార్చి 28 సామాజిక తెలంగాణ**

ఖేడ్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన చాకలి అంజయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించాడు.మృతుడి ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోవడం, ఇద్దరు సంతానం ఉండడంతో అతని బీద పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ గోస్కె సురేష్ సహకారంతో గ్రామ పెద్దలు,గ్రామస్థులందరు కలిసి మానవతా దృక్పధంతో చందాలు వేసుకొని అంత్యక్రియల నిమిత్తం రూ,41500/-లు ఆర్థిక సహాయం మృతుడి భార్యకు అందజేశారు.

# తిరుమలగిరి తండాల ప్రజల నీటి తంటా!
# ఉగాది దాటింది అంటే నీటి ఎద్దడి అంతా!

- **తిరుమలగిరి తండాల్లో త్రాగునీటి కష్టాలు తారాస్థాయికి**
- **ఉగాది దాటితే నీటి ఎద్దడి భయం... తిరుమలగిరి తండాల ఆవేదన**
- **బిందెడు నీళ్ల కోసం గంటల నిరీక్షణ... గిరిజన తండాల దుస్థితి**
- **మిషన్ భగీరథ నీళ్లు ఎక్కడ? తండాల ప్రజల ఆగ్రహం**
- **"సారూ మా గ్రామానికి నీరు కావాలి"... తిరుమలగిరి తండాల విన్నపం**

**తిరుమలగిరి, మార్చి 28 సామాజిక తెలంగాణ**

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలంలోని గిరిజన తండాలలో త్రాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గట్టుమీద తండా, రంగుల తండా, తూటిపేట తండా, గరికిన తండా, సుంకుశాల తండాలలో నీటి కొరత రోజురోజుకీ పెరుగుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. చుట్టూ సాగర్ నీరు ఉన్నా తాగునీటికి నోచుకోలేని పరిస్థితి నెలకొనడం స్థానికులను కలవరపెడుతోంది. ఉగాది మాసం దాటితే ప్రతి





ఏడాది నీటి ఎద్దడి తప్పదని, ఈసారి పరిస్థితి మరింత దారుణంగా ఉందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లలు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం వాటిలో నీరు రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బిందెడు నీళ్ల కోసం గంటల తరబడి వేచి చూసినా చెంబు నిండడం లేదని మహిళలు చెబుతున్నారు. ప్రస్తుతం తండావాసులు దూర ప్రాంతాల్లోని పొలాల బావులు, బోర్ల వద్దకు వెళ్లి నెత్తిపై బిందెలు మోసుకొని నీటిని తెచ్చుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళలు నీటి కోసం పోటీ పడాల్సిన పరిస్థితి నెలకొంది. తాగునీటి కొరత తీవ్రంగా ఉండడంతో, బాటసారులు నీళ్లు అడిగినా ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని గ్రామస్థులు చెబుతున్నారు. "బాటిల్ రక్తం ఇవ్వగలం కానీ చెంచాడు నీళ్లు ఇవ్వలేము" అనే స్థాయికి పరిస్థితి దిగజారిందని వారు వాపోతున్నారు. ఇప్పుడే మార్చి చివరి వారంలో పరిస్థితి ఇలా ఉంటే, రాబోయే ఏప్రిల్, మే, జూన్ నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మూగజీవాలకు నీళ్లు ఎలా అందించాలనే ఆందోళన కూడా వారిలో వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ప్రభుత్వాలు మారినా తమ గ్రామాల పరిస్థితి మారలేదని తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నప్పటికీ, అధికారుల నుంచి స్పందన లేకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తండాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే ఉద్యమానికి దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# లోక్ అదాలత్ లో 545 కేసుల పరిష్కారం




**నారాయణఖేడ్,మార్చి 28 సామాజిక తెలంగాణ**

ఖేడ్ లోని మున్సిఫ్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 545 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ న్యాయమూర్తి మంథని శ్రీధర్ తెలిపారు.శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రజలు తమ వివాదాలను త్వరితగతిన మరియు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ వేదికగా నిలుస్తుంది అన్నారు.పరస్పర అంగీకారంతో,రాజీ కుదుర్చుకొని పోలీసులు,లాయర్ల సహాయంతో శాంతియుతంగా కేసులు కొట్టివేసుకోవడానికి లోక్ అదాలత్ ఉపయోగపడుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సిఐలు,ఎస్సైలు,రెవిన్యూ,ఎక్సైజ్,బ్యాంక్, ఫైనాన్స్ తదితర అధికారులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలి

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**సామాజిక తెలంగాణ / వనపర్తి: మార్చి 28 :** విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఎదురయ్యే ఆటంకాలతో నిరుత్సాహానికి గురి కావద్దని పట్టుదలతో చదివి లక్ష్యానికి చేరుకోవాలని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి లోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ లోవార్షిక సాంస్కృతిక సమావేశ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు. చిన్నారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూవిద్యార్థులు తమ ప్రతిభను నిరూపించగలుగుతే ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు కూడా నేర్పించండి అని ఉపాధ్యాయులకు సూచించారు.క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంట్లో పిల్లలకు తెలుగులోనే మాట్లాడే విధంగా చూడాలని తెలుగు భాష తల్లి కన్నా గొప్పదని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, రీల్స్ కు దూరంగా ఉండి చదువుకోవాలని అప్పుడే మంచి ర్యాంకులు సాధిస్తారని సూచించారు. అంతేకాకుండా మానసిక ఉల్లాసానికి విద్యార్థులకు క్రీడలు, యోగ, జిమ్ లాంటి సాధనలు కూడా అవసరమని, అకాడమీ యాజమాన్యం విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, వనపర్తి కౌన్సిలర్స్ రమాదేవి, బండారి విజయలక్ష్మి , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ స్రవంతికి కీలక బాధ్యతలు

**పెద్దపల్లి జిల్లా ఎన్ హెచ్ ఆర్ సీ ఐ లీగల్ అడ్వైజర్గా నియమించిన స్టేట్ కన్వీనర్ జంగపెల్లి యశ్వంత్**



**సామాజిక తెలంగాణ పెద్దపల్లి జిల్లా** కమాన్ పూర్ మండల్ , జూలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది స్రవంతి ని జిల్లా లీగల్ అడ్వైజర్గా గ నియమితులయ్యారు. ఈ ఒక కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి ఐ(నేషనల్ హ్యూమన్ రైట్స్ కమ్యూనిటీ) స్టేట్ కన్వీనర్ యశ్వంత్ సమక్షంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ, సామాన్యులకు న్యాయ సహాయం అందించడంలో మరియు మానవ హక్కుల రక్షణలో స్రవంతి కీలక పాత్ర పోషిస్తారని ఆకాంక్షించారు. స్రవంతి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, జిల్లాలోని బాధితులకు న్యాయం చేకూరేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, న్యాయవాదులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు

## జైపూర్ లో బిఎల్ఓ లకు ప్రత్యేక సమగ్ర సవరణ పై శిక్షణ



**సామాజిక తెలంగాణ , జైపూర్, మార్చి 28** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పరిధిలోని బూత్ స్థాయి అధికారు బి ఎల్ ఓ లకు జైపూర్ మండలం తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు తహశీల్దార్ వనజారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ –పై ప్రత్యేక సమగ్ర సవరణ ) కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్, బి ఎల్ ఓ లకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకనుగుణంగా ఏప్రిల్ నెలలో ఎస్ ఐ ఆర్ నిర్వహించడం జరుగుతుందని, అందుకనుగుణంగా బి ఎల్ ఓ లు ముందస్తుగా మరణించిన ఓటర్ల జాబితా, వలస వెళ్లిన ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నాయబ్ తహశీల్దార్ సంతోష్ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు నిర్వర్తించాల్సిన విధుల పట్ల శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎలక్షన్ సూపర్వైజర్లు అపర్ణ దేవి, తిరుపతి, స్వామి, మండలంలోని బి ఎల్ ఓ లు అందరూ పాల్గొన్నారు.

## మంథనిలోని పద్మశాలి వీధిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



**సామాజిక తెలంగాణ మంథని,మార్చి 28:** మంథని పట్టణంలోని పద్మశాలి వీధిలో శనివారం రోజున ఎలాంటి అనుమతులు లేకుండా ఆటో ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న గంట సమ్మయ్యను పట్టుకొని వారి వద్ద నుండి పది సంచుల్లో సుమారు 4.60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మంథని పోలీసులు చాక చక్యంగా పట్టుకున్నారు.ఆ బియ్యం విలువ సుమారు 21,080/- రూ”లు విలువ కలదు.ఆ రేషన్ బియ్యాన్ని బేగంపేటకు చెందిన తూర్పాటి రాజుకు విక్రయిస్తానని గంట సమ్మయ్య తెలిపినాడు.వారు ఇచ్చిన వివరణ మేరకు గంట సమ్మయ్య,తూర్పాటి రాజులపై కేసు నమోదు చేసామని మంథని ఎస్సై రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు..

## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో మెరిసిన మహాముత్తారం బాలుడు




**సామాజిక తెలంగాణ /మహాముత్తారం, మార్చి 28:** మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ మహా ముత్తారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి తన ప్రతిభతో, తాజాగా విడుదలైన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఐదో తరగతి చదువుతున్న కట్ల శిశ్వాంత్ ఆరవ తరగతి ప్రవేశానికి అర్హత సాధించి ఆంధ్రప్రదేశ్‌లోని సైనిక్ స్కూల్లో సీటు పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనూ నాణ్యమైన విద్య అందిస్తున్నామని, దీనికి ఇదే నిదర్శనమని తెలిపారు. విద్యార్థి కట్ల శిశ్వాంత్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు.

## జిల్లాలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ సమృద్ధి అక్రమాలపై కఠిన చర్యలు కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, సామాజిక తెలంగాణ మార్చి 28:** జిల్లాలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్పీ సంకీర్త్‌తో కలిసి ఆయన మాట్లాడారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో లక్షా 20 వేల మంది గ్యాస్ వినియోగదారులు ఉన్నారని తెలిపారు. పెట్రోల్, డీజిల్ అత్యవసర సేవలకు తగిన నిల్వలు ఉంచాలని సూచించారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రీఫిల్లింగ్ సెంటర్లపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి 19 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దని, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని అధికారులు స్పష్టం చేశారు. అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

## మానవత్వం చాటుకున్న హిందూ సేవాసమితి....



**సామాజిక తెలంగాణ / హన్మకొండ** మన సనాతన హిందూ సేవా సమితి నుండి 169 వ సేవా కార్యక్రమం... తల్లితండ్రులు లేక దాతల సహాయం తో పెళ్లి చేసుకుంటున్న వరంగల్ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన వెల్దండి నాగరాణి (వికలాంగురాలు) కీ పెళ్లికి కావాల్సిన బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందించాము... ఈ కార్యక్రమం లో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్,, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు,, సలహాదారులు అంచూరి వేణుగోపాల్,, ప్రతాపగిరి గణేశ్,, గ్రూప్ సభ్యులు బడుగు రాము,,, గంగిడి ధర్మారెడ్డి,, బైరిశెట్టి కార్తీక్,,మేకల శశికాంత్,, నగునూరి సంతోష్,,పేర్ణ భరత్,, మేరుగు కరుణాకర్ పడకంటి రామచందర్ పాల్గొన్నారు....

## దూరదర్శన్ ఛానల్ లో ముదిగుంట గ్రామాన్ని ఉద్దేశించి మాట్లాడనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



**సామాజిక తెలంగాణ , జైపూర్,మార్చి 28** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామ పంచాయతీని ఉద్దేశించి భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రోగ్రాం లో రేపు అనగా 29-03-2026 న ఉదయం 11 గంటలకు దూరదర్శన్ ఛానల్ లో భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడనున్నారు. 28-3-2026 న ముదిగుంట గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామంలో ఇంటింటికి నిర్మించిన ఇంకుడు గుంతలను పరిశీలించడం జరిగింది.ఈ ఇంకుడు గుంతల నిర్మాణం వలన లబ్దిదారులకు, గ్రామానికి జరిగిన ప్రయోజనాలను లబ్దిదారుల నుండి తెలుసుకోవడం జరిగింది.వాటర్ షెడ్ డిపార్ట్ మెంట్ వారు ఫారెస్ట్ లో చేపట్టిన నీటి కుంటలను కూడా పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆకుల రవికుమార్ ,జైపూర్ ఎంపీడీఓ జి.సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావు,పంచాయతీ కార్యదర్శి పి.సురేష్, ఎం జి ఎన్ ఆర్ ఈ జి స్ సిబ్బంది అయిన టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్, పాలకవర్గ సభ్యులు,గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ కృష్ణ పత్తి గోదాంలో అగ్ని ప్రమాదం..

**రంగారెడ్డి జిల్లా, మార్చి 28 సామాజిక తెలంగాణ** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని శ్రీ కృష్ణ పత్తి గోదాంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ రోజు ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఆకస్మికంగా మంటలు చెలరేగి, గోదాంలో నిల్వ ఉంచిన పత్తి అగ్నికి ఆహుతైంది.సంఘటన స్థలాన్ని షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీ నారాయణ,సీఐ ప్రసాద్ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరుపై విచారణ జరుపుతున్నామని ఏసీపీ లక్ష్మీ నారాయణ



తెలిపారు.వివరాల్లోకి వెళితే, సీసీఐ ధృవీకరించిన శ్రీ కృష్ణ పత్తి గోదాంలో మంటలు చెలరేగినట్లు వెల్లడించారు. గోదాం బయట నుంచి పొగ రావడం గమనించిన సిబ్బంది వెంటనే ఫైర్ ఇంజన్‌కు మరియు పోలీసులకు సమాచారం అందించారు.గోదాంలో విద్యుత్ సరఫరా లేదని, నిన్న రాత్రి పడిన ఉరుములు, వర్షాల ప్రభావంతో ప్రమాదం జరిగి ఉండవచ్చనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ లక్ష్మీ నారాయణ తెలిపారు.

# బిజినెస్

## నోకియాలో భారీ ఉద్యోగాల కోత .. భారత్‌లోనూ లేఆఫ్‌లు ..!





బిజినెస్ : ఇటీవల అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు భారీ స్థాయిలో ఉద్యోగాలను కోత పెట్టిన సంగతి విదితమే. ఇప్పుడు టెలికాం రంగంలో కూడా ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి.. గత కొన్నేళ్లుగా క్రమక్రమంగా ఉద్యోగులను ఇంటిబాటపట్టిస్తున్న నోకియా ... ఇప్పుడు ఏకంగా 14 వేలమంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించింది. వారిలో భారతీయులు కూడా ఉన్నారు.

**20 శాతం కోత ....**

ప్రస్తుతం నోకియాలో ప్రపంచవ్యాప్తంగా సుమారు 74 వేల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తుండగా .... అందులో దాదాపు 17 వేల మంది భారత్‌లో ఉన్నారు. మొత్తం వర్క్‌ఫోర్స్‌లో సుమారు 20 శాతం కోత విధించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. ముఖ్యంగా భారత్‌లో వ్యాపార ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. 2025 చివరి త్రైమాసికంలో కంపెనీ భారత విభాగంలో నికర అమ్మకాలు 15 శాతం పడిపోవడం గమనార్హం.

**అదనపు పదవులు తొలగింపు ....**

ఇక సంస్థలో నాయకత్వ మార్పులు కూడా చోటుచేసుకున్నాయి. ఏప్రిల్ 1, 2026 నుంచి సమర్ మిట్టల్‌ను ఇండియా కంట్రీ బిజినెస్ లీడర్‌గా, విభా మెహ్రాను కంట్రీ మేనేజర్‌గా నియమించారు. ఇంతకుముందు ఈ బాధ్యతలు నిర్వహించిన తరుణ్ ఛబ్రా పదవి నుంచి తప్పుకున్నారు. సంస్థలోని క్లౌడ్ అండ్ నెట్‌వర్క్ సర్వీసెస్, మొబైల్ నెట్‌వర్క్స్ విభాగాల విలీనం వల్ల ఏర్పడిన అదనపు పదవులను తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

**క్రమంగా తగ్గుతున్న ఉద్యోగుల సంఖ్య ..!**

గత కొన్నేళ్లుగా నోకియాలో ఉద్యోగుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. 2018లో లక్షకు పైగా ఉన్న ఉద్యోగుల సంఖ్య ఇప్పుడు గణనీయంగా తగ్గిపోయింది. భారత్‌తో పాటు యూరప్‌లోని గ్రీస్, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్ దేశాల్లో కూడా సుమారు 1,400 మందిని తొలగించే ప్రక్రియ కొనసాగుతోంది.

## దిమ్మదిరిగే షాకిచ్చిన బంగారం, వెండి ధరలు.. తులంపై భారీగా పెరుగుదల



బంగారం, వెండి ధరలు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో తగ్గుతున్న బంగారం, వెండి ధరలు.. గత రెండు రోజులుగా పరుగులు పెడుతున్నాయి. భారీగా తగ్గాయని ఆనందపడ్డలోగానే మళ్లీ ఆందోళన కలిగిస్తున్నాయి.తాజాగా మార్చి 28వ తేదీన ఉదయం 10 గంటల సమయంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాములపై ఏకంగా 2,510 రూపాయలు పెరిగింది. అదే 22 క్యారెట్ల 10 గ్రాములపై 2,300 వరకు ఎగబాకింది. ఇదే విధంగా 18 క్యారెట్ల 10 గ్రాములపై1880 రూపాయల వరకు పెరిగింది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,48,090 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,35,750 వద్ద ట్రేడవుతోంది. అలాగే 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,11,070 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి విషయానికొస్తే దీనిపై కూడా భారీగా పెరిగింది. హైదరాబాద్‌లో ఏకంగా 5 వేల రూపాయల వరకు ఎగబాకింది. కిలో వెండి ధర రూ.2,50,000, ఇతర నగరాల్లో ఇంకాస్త తక్కువగా ఉంది. ముంబై, ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో రూ.2,45,000 వద్ద ట్రేడవుతోంది.అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం వ్యాపారం ప్రధానంగా అమెరికన్ డాలర్‌లోనే జరుగుతుంది. డాలర్ బలపడితే ఇతర దేశాల కరెన్సీలతో కొనుగోలు చేసే వారికి బంగారం ఖరీదుగా అనిపిస్తుంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా కొనుగోలు తగ్గుతుంది. డిమాండ్ తగ్గడం వల్ల సహజంగానే బంగారం ధరలపై ప్రభావం పడుతుంది

## నయా రెనో డస్టర్

**హైదరాబాద్,**

రెనో నయా డస్టర్‌ను రాష్ట్ర మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ కారు రూ.10.49 లక్షల నుంచి రూ.18.09 లక్షల లోపు లభించనున్నది.ఎకో ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్స్, రిమోట్ కీలెస్ ఎంట్రీ, 35 భద్రత ఫీచర్లలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, టీపీఎంఎస్, హెచ్ఎస్ఏ, ఈఎస్పీ, వైర్‌లెస్ స్మార్ట్‌ఫోన్, రియర్ వ్యూ కెమెరా, ఎలక్ట్రిక్ పానోరమిక్ సన్‌రూఫ్ వంటి ఫీచర్స్‌తో తయారు చేసింది.




## బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలకు గ్రీన్ సిగ్నల్

**బంగ్లాదేశ్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రసారాల విషయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తూ, ఇకపై ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రసారాలకు ఎలాంటి అడ్డంకులు ఉండబోవని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం దేశంలోని క్రికెట్ అభిమానులకు ఊరటనిచ్చింది.

అభ్యంతరం లేదు : మంత్రి జహీర్ ఉద్దీన్

బంగ్లాదేశ్ సమాచార, ప్రసార శాఖ మంత్రి మంత్రి జహీర్ ఉద్దీన్ మాట్లాడుతూ .... క్రీడలను రాజకీయాలతో కలపడం తమ ఉద్దేశం కాదని తెలిపారు. ఐపీఎల్ ప్రసారాలను పూర్తిగా వాణిజ్యపరంగా పరిగణిస్తామని, ప్రసార హక్కుల కోసం ఏదైనా ఛానెల్ దరఖాస్తు చేస్తే అనుకూలంగా పరిశీలిస్తామని వెల్లడించారు. అంతర్జాతీయ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లు ప్రసారం చేయడంలో ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ కేబుల్ ఆపరేటర్ల సంఘం కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించింది. ప్రసారాలను నిలిపివేయాలని




తమకు ఎలాంటి తాజా ఆదేశాలు లేవని, స్టార్ స్పోర్ట్స్ వంటి ఛానెల్‌లు ఐపీఎల్‌ను ప్రసారం చేస్తే అవి నిరంతరంగా కొనసాగుతాయని వెల్లడించింది. గతంలో మహమ్మద్ యూనుస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం విధించింది. ఆ సమయంలో నెలకొన్న కొన్ని వివాదాస్పద పరిణామాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంక్షలను పూర్తిగా ఎత్తివేసింది. తాజా పరిణామంతో ఐపీఎల్ 2026 సీజన్ ప్రసారాలకు మార్గం సుగమమవడంతో పాటు, బంగ్లాదేశ్ ప్రేక్షకులు మళ్లీ ఈ ప్రముఖ క్రికెట్ లీగ్‌ను ఆస్వాదించే అవకాశం దక్కనుంది.

## ఐఎస్ఎల్‌కు రూ.2,129కోట్ల బిడ్

**రాబోయే 20ఏళ్లకు జీనియస్ స్పోర్ట్స్ దాఖలు**

**కోల్‌కతా:**

భారత ఫుట్‌బాల్‌కు మంచి రోజులు రానున్నాయి. ఇండియన్ ఫుట్‌బాల్ లీగ్(ఐఎస్ఎల్)కు సుమారు రూ.2,129కోట్లకు జీనియర్ స్పోర్ట్స్ బిడ్ దాఖలు చేసింది. ఇండియన్ సూపర్ లీగ్(ఐఎస్ఎల్), ఫెడరేషన్ కప్ మరియు ఇండియన్ ఉమెన్స్ లీగ్ 1, 2కోసం భారత ఫుట్‌బాల్ సమాఖ్య(ఎఐఎఫ్ఎఫ్) రాబోయే 20ఏళ్లకు బిడ్‌లను ఆహ్వానించింది. దీంతో లండన్‌కు చెందిన స్పోర్ట్స్ టెక్నాలజీ సంస్థ జీనియస్ స్పోర్ట్స్ రూ.2,129కోట్ల బిడ్‌ను దాఖలు చేసినట్లు ఎఐఎఫ్ఎఫ్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఐఎస్ఎల్ సీజన్ ప్రారంభ భాగస్వామి అయిన ఫ్యాన్‌కోడ్(సుమారు రూ.1190కోట్లు) వేసిన బిడ్ కంటే ఇది రెట్టింపు.





అలాగే 2009లో రిలయన్స్ యాజమాన్యంలోని ఫుట్‌బాల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ లిమిటెడ్(ఎఫ్ఎస్‌డిఎల్)తో కుదిరిన సుమారు రూ.750కోట్లకు మూడురెట్లు అధికంగా ఉంది. ఎఐఎఫ్ఎఫ్ నిబంధనల ప్రకారం ప్రతి ఏటా ఐదు శాతం పెరుగుదల తప్పనిసరి. బిడ్‌లో భాగంగా జీనియస్ స్పోర్ట్స్ రాబోయే 20ఏళ్ల(15౦5) మొదటి ఏడాదికి సుమారు రూ.64కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. తదుపరి 15ఏళ్ల ఫ్యాన్‌కోడ్ క్రింద రూ.36కోట్లు, ఎఫ్ఎస్‌డిఎల్‌కు రూ.50కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. బిడ్‌ను ఎఐఎఫ్ఎఫ్ మార్చి 29న కార్యనిర్వాహక కమిటీ ముందు సమర్పించనుండగా.. వాణిజ్య భాగస్వామిపై తుది ప్రకటన విడుదల కావాల్సి ఉంది.

# స్పోర్ట్స్

## గాయంతో ధోనీ దూరం



**న్యూఢిల్లీ:**

ఐపీఎల్‌లో ఆదిలోనే చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఐకాన్ ప్లేయర్ మహేంద్రసింగ్ ధోనీ గాయం కారణంగా రెండు వారాల పాటు ఆటకు దూరమయ్యాడు. ఈ విషయాన్ని చెన్నై యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో అధికారికంగా పేర్కొంది. 'ధోనీ ప్రస్తుతం తొడ కండరాల గాయంతో బాధపడుతున్నాడు.పూర్తిగా కోలుకునేందుకు దాదాపు రెండు వారాల సమయం పట్టే అవకాశముంది. దీంతో లీగ్‌లో కొన్ని మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండటం లేదు' అని చెన్నై తెలిపింది. ఐపీఎల్ మొదలైన 2008 నుంచి ఆడుతున్న 44 ఏండ్ల ధోనీ..చెన్నై ఐదు సార్లు టైటిల్ విజేతగా నిలువడంలో కీలకంగా వ్యవహరించాడు. ప్రతీ సీజన్ ప్రారంభానికి ముందు ధోనీ రిటైర్మెంట్‌పై ఊహాగానాలు మొదలవుతూనే ఉంటాయి. ఈసారి కూడా ధోనీ ఆఖరి ఆట ఆడేస్తాడా అంటూ చర్చ జరుగుతున్నది.




# శ్రీలంక సివిల్ వార్ నేపథ్యంలో నవీన్ చంద్ర 'నీలిర'

## ఆకట్టుకుంటున్న ట్రైలర్!

తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు సమర్పణలో, నవీన్ చంద్ర, సనంత్ ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'నీలిర'. ఈ చిత్రం ఏప్రిల్ 03న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే..1988 నాటి శ్రీలంక అంతర్యుద్ధం (జఅజఅశ్రీ ఔఖుతీ) నేపథ్యంలో సాగే చిత్రమని తెలుస్తుంది. కథ ఒక సందడిగా సాగే వివాహ వేడుకతో మొదలై, ఒక్కసారిగా యుద్ధం సృష్టించిన బీభత్సం వైపు మళ్లుతుంది. మారణహోమం మధ్య ఒక కుటుంబం ఎదుర్కొన్న ప్రాణభయం, మనుగడ కోసం వారు పడ్డ ఆవేదన మరియు అణచివేతకు వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని దర్శకుడు సోమీధరన్ వెండితెరపై అత్యంత సహజంగా ఆవిష్కరించారుఈ సినిమాలో నవీన్ చంద్ర తన నటనతో ఆకట్టుకోగా, సనంత్, రూప కొడువాయూర్ మరియు కపిల వేణు తమ పాత్రల్లో ఒదిగిపోయారు. 'ఖ' అందించిన నేపథ్య సంగీతం ఈ యుద్ధ వాతావరణానికి మరింత బలాన్ని చేకూర్చింది. స్టోన్ బెంచ్ ఫిలిమ్స్ పతాకంపై కార్తికేయన్ సంతానం, కార్తీక్ సుబ్బరాజు నిర్మించిన ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటికి చెందిన స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. ఇటీవల జరిగిన సినిమా వేడుకకు వెట్రిమారన్, లోకేష్ కనగరాజ్ మరియు ఏఆర్ మురుగదాస్ వంటి దిగ్గజ దర్శకులు హాజరై, యుద్ధం వెనుక ఉన్న సామాన్య మనుషుల బాధలను ఈ సినిమా ప్రతిబింబిస్తుందని ప్రశంసించారు. భారీ అంచనాలతో రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 3, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## మాల్దీవుల్లో చిల్ అవుతున్న దృశ్యం పాప..




# చెల్లి నిర్మాత... అన్న హీరోగా బరిలోకి

## వరుణ్‌తేజ్ కొత్త సినిమాకు పవన్ క్లాప్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు యదువంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మెగా ఫ్యామిలీ మొత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని దర్శకుడు యదువంశీ స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# ఆ సినిమా పైనే ఆశలు పెట్టుకున్న వైష్ణవి..

సోషల్ మీడియా ద్వారా క్రేజ్ తెచ్చుకున్న భామల్లో వైష్ణవి చైతన్య ఒకరు. ఈ చిన్నది సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాదు ఈ అమ్మడు పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించి ఆకట్టుకుంది.హీరోయిన్ రేంజ్ అందంతో ఈ కుర్రది కుర్రాళ్ల గుండెల్లో బాణాలు గుచ్చింది. కెరీర్ బిగినింగ్ లో పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసి మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తుంది. బేబీ సినిమాతో హీరోయిన్ గా మారింది వైష్ణవి.సాయి రాజేష్ దర్శకత్వంలో, ఆనంద్ దేవరకొండ నటించిన బేబీ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. చిన్న సినిమాగా వచ్చిన ఈ మూవీ.. ఎవ్వరూ ఊహించని విధంగా సినిమా హిట్ అవ్వడంతో పాటు నటీనటులు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది.బేబీ సినిమా తర్వాత లవ్ మీ అనే సినిమా చేసింది. ఈ సినిమాడిజాస్టర్ అయ్యింది. ఇక ఇప్పుడు ఎపిక్ అనే సినిమా చేస్తుంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమా తప్ప వైష్ణవి చేతిలో మరో సినిమాలేదు. దాంతో ఈ సినిమా పై భారీ ఆశలు పెట్టుంది ఈ అమ్మడు.ఎపిక్ సినిమా హిట్ అయితే ఈ చిన్నదానికి అవకాశాలు క్యూ కడతాయి. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రెగ్యులర్ గా ఫోటోలు పంచుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది. గ్లామరస్ ఫొటోలతో పాటు ట్రెడిషనల్ ఫోటోలను కూడా పంచుకుంటుంది ఈ కుర్ర భామ.

# కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు



రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com